www.trinetnews.com

# త్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 20 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు ఆదివారం ఆగస్ట్ 30, 2026 పేజీలు:12 వెల.10/-


ఓల్డ్ సిటీ మెట్రో పనులపై కీలక అప్ డేట్



2లో

విశ్వవిద్యాలయాలలో విద్యాబోధన తీరు మారాలి



12




## ఉద్యమకారుల రుణం తీర్చడం ప్రభుత్వ బాధ్యత

- గుర్తింపు ప్రక్రియ జాప్యం లేకుండా పూర్తి చేయాలి
- ప్రత్యేక వెబ్‌సైట్‌లో దరఖాస్తుల స్వీకరణ
- ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని యోచన
- పింఛన్, ఆరోగ్య కార్డులు కల్పించే యోచన
- ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు సానుకూలత

హైదరాబాద్:
తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రితో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ భేటీ అయింది. కమిటీ సభ్యులు కేశవరావు, కోదండరామ్, రాములునాయక్, మోతె శోభన్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీలతో జరిపిన సంప్రదింపుల వివరాలతో కూడిన నివేదికను సీఎంకు అందజేశారు. ఉద్యమకారుల గుర్తింపు కసరత్తును జాప్యం లేకుండా పూర్తి చేయాలని సీఎం వారికి సూచించారు. ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేసి డిజిటల్ దరఖాస్తులు స్వీకరించాలన్నారు.



ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చేందుకు, పింఛన్, హెల్త్‌కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నట్లు కమిటీ వెల్లడించింది.

## సర్ గడువు పెంచాలని సీఎం లేఖ

- అక్టోబర్ 19 తర్వాత మరో 4 వారాలు పెంచాలని విజ్ఞప్తి
- ఓటర్ల పరిశీలనలో లోపాలున్నాయని అభ్యంతరం
- నోటీసు లేకుండా ఓట్లు తొలగించొద్దని సూచన
- ముసాయిదా జాబితాను రెండుసార్లు చదివించాలని కోరారు
- నోటీసులకు సమాధానానికి 4 వారాల గడువు ఇవ్వాలని విజ్ఞప్తి
- మూడు జిల్లాల్లో అదనపు అధికారుల నియామకం కోరారు



హైదరాబాద్:
ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని కోరుతూ.. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. అక్టోబర్ 19తో గడువు ముగుస్తున్నందున మరో 4 వారాలు పెంచాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున గడువు పెంచాలని కోరారు. 'సర్'కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని, ఇళ్లు మారితే నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని కోరారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటర్ జాబితాను కనీసం రెండుసార్లు చదివి వినిపించాలన్నారు. నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు 4 వారాల గడువు ఇవ్వాలన్నారు. పట్టణాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, మండలస్థాయి అధికారులు ఇచ్చే డాక్యుమెంట్‌నూ ఆమోదించాలని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అదనపు ఈఆర్‌వోలను నియమించాలని కోరారు.

## వరదల్లో కొట్టుకొచ్చిన బ్యాంకు లాకర్

- లాకర్ పగలగొట్టి నగదు దోచుకున్న స్థానికులు
- ఘటనపై పోలీసుల దర్యాప్తు
- 29 మంది అదుపులోకి
- నిందితుల నుంచి రూ.50 లక్షలు స్వాధీనం



నేపాల్‌లో ఆకస్మిక వరదలు సృష్టించిన విలయం తీరని నష్టాన్ని మిగిల్చింది. గ్రామాలకు గ్రామాలు కొట్టుకుపోవడంతో ప్రాణ, ఆస్తి నష్టం భారీగానే నమోదవుతోంది. విపత్తు వేళ బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం విరాళాలు సేకరిస్తున్న క్రమంలోనే ఓ ఘటన చోటుచేసుకుంది. వరదల్లో ఓ బ్యాంకు లాకర్ కొట్టుకురాగా.. దాన్ని పగలగొట్టిన కొందరు వ్యక్తులు అందులో ఉన్న నగదును దోచుకెళ్లారు.
ధాడింగ్ జిల్లా పోలీసుల ప్రకారం.. రసువా జిల్లాలోని భోటే కోశి ప్రాంతంలో సంభవించిన వరదల్లో ఓ బ్యాంకు లాకర్ కొట్టుకువచ్చింది. అది ధాడింగ్ జిల్లాలోని నది తీరంలో ఓ చోట కనిపించింది. దానిని గుర్తించిన కొందరు స్థానికులు ఇళ్లకు తీసుకెళ్లి పగలగొట్టారు. అందులో ఉన్న నగదును తీసుకెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. మొత్తం 29 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ. 50లక్షల నగదును (భారత కరెన్సీలో) స్వాధీనం చేసుకున్నారు.



### వాతావరణ శాఖ హెచ్చరిక.. ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్

హైదరాబాద్:
వాతావరణ శాఖ రాష్ట్రానికి వర్ష హెచ్చరికలు జారీ చేసింది. మహబూబ్‌నగర్, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్, వికారాబాద్ జిల్లాలకు వర్షసూచన చేసింది. ఈనేపథ్యంలో ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. దానితో పాటు పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. అదేవిధంగా పలు ప్రాంతాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీచే అవకాశం ఉందని తెలిపింది. వర్షాలతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున చెట్లకింద, హోర్డింగుల వద్ద ప్రజలెవరూ నిల్చోకూడదని సూచనలు చేసింది.

2లో



### రెస్టారంట్లపై అధికారుల దాడులు..

హైదరాబాద్:
నగరవాసుల ఆరోగ్యంతో ఆటలాడుతున్న హోటళ్లు, రెస్టారంట్లపై తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఉక్కుపాదం మోపింది. ఏడు ప్రముఖ రెస్టారెంట్లలో ఆరు ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు చేశాయి. పలు రెస్టారంట్ల వంటశాలల్లో కనీస ప్రమాణాలు పాటించకుండా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఈ సోదాల్లో వెలుగులోకి వచ్చింది.

### అర్వింద్‌పై బీజేపీ నేతల అసంతృప్తి.. నాంపల్లి కార్యాలయం ముట్టడికి పిలుపు





### జీ.వో 97పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు..

జీ.వో 97పై స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం జీవో 97 ను రద్దు చేయాలని అన్నారు. 2026 ఆగస్టు 29న ప్రెస్ మీట్ నిర్వహించిన కడియం.. పాలిటెక్నిక్ విద్యార్థులను శక్తి యూనివర్సిటీలో కలపడం సరైంది కాదని అన్నారు.

2లో



### కౌశిక్‌రెడ్డిపై అభియోగాలు వెనక్కి తీసుకోవాలి

- ఎథిక్స్ కమిటీ సమావేశంలో బీఆర్ఎస్ డిమాండ్
- కౌశిక్‌రెడ్డికి వివరణ ఇచ్చే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి
- వీడియోలో సైగలు తప్ప మాటలు లేవని వాదన
- కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సభ్యుల డిమాండ్
- బీఆర్ఎస్, భాజపా కలిసి పనిచేస్తున్నాయని కాంగ్రెస్ ఆరోపణ
- తదుపరి భేటీకి కౌశిక్‌రెడ్డి, కడియం శ్రీహరికి పిలుపు

హైదరాబాద్:
శాసనసభ ఎథిక్స్ కమిటీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అంశంపై చర్చ జరిగింది. ఛైర్మన్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధ్యక్షతన ఎథిక్స్ కమిటీ ఈరోజు

మిగతాది 2లో



### 'సర్' నోటీసుల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

- ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా ఇవ్వాలి
- విచారణ తేదీ, సమయం రెండు రోజుల ముందే తెలపాలి
- వివరణకు వారం రోజుల గడువు
- నోమ్యాపింగ్, అనుమానిత ఓటర్ల జాబితా పార్టీలకు ఇవ్వాలి
- అభ్యంతరాలు, క్లెయిమ్‌ల వివరాలు ప్రతివారం అందించాలి

హైదరాబాద్:
ఎస్ఐఆర్‌లో నోటీసుల ప్రక్రియను పకడ్బందీగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు.

## రక్షకులే భక్షకులయ్యారు

- ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది
- పేదలకు ఓ న్యాయం.. పెద్దలకు మరో న్యాయమా?
- భూముల వ్యవహారంలో కమీషన్ల ఆరోపణలు
- సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- పేదల ఉసురు ప్రభుత్వానికి తగులుతుందంటూ వ్యాఖ్యలు
- 58, 59 జీవోలతో పేదలకు ఇబ్బందులు


సంగారెడ్డి:
రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పేదలకు ఓ న్యాయం.. పెద్దలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. సంగారెడ్డిలో ఈరోజు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.



2లో..

### కౌశిక్‌రెడ్డిపై అభియోగాలు వెనక్కి తీసుకోవాలి: బీఆర్ఎస్

హైదరాబాద్:
శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. క్యాబినెట్, ప్రభుత్వంలో మార్పు రావాలన్నారు. క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే కొత్తదనం వస్తుందని పేర్కొన్నారు. "ఏ పార్టీలోనూ క్రమశిక్షణ లేదు. కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ తగాదాలు తగ్గించాల్సిన అవసరం ఉంది. సీనియర్ నేత చిన్నారెడ్డి పార్టీ లైన్ దాటి మాట్లాడటం సరికాదు. గీత దాటిన వారిపై వేటు వేయకపోతే పార్టీకే నష్టం.



2లో

తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఆదివారం ఆగస్ట్ 30, 2026

www.trinetnews.com

# రక్షకులే భక్షకులయ్యారు

మొదటిపేజీ తరువాయి

నిషేధిత జాబితాలో భూములు పెట్టిన తర్వాత సీఎం, మంత్రి పొంగులేటి ఏజెంట్లు కమిషన్ కోసం తిరుగుతున్నారన్నారు. రక్షకుడిగా ఉండాల్సిన ప్రభుత్వం.. భక్షకుడిగా మారిందని ఆరోపించారు.కన్న తల్లి పాములా మారి కాటేస్తుందా..? చేసిన తప్పుకు సీఎం రేవంత్ చెంపలేసుకుని క్షమాపణ చెప్పాలి. సూర్యుడి చుట్టూ భూమి తిరిగినట్టు... భూముల చుట్టూ సీఎం రేవంత్ తిరుగుతున్నారన్నారు.పేదల ఉసురు ఈ ప్రభుత్వానికి తగులుతుందన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్, ఆయన తమ్ముళ్లు కడుపు నింపుకుంటున్నారని కళ్యాణలక్ష్మి చెక్కులు పెళ్లయి పిల్లలు పుట్టిన తర్వాత వస్తున్నాయి. 58, 59 జీవోల పేరుతో కొందరు అధికారులు పేద ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 'సర్' నోటీసుల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి

బీఎల్వోలు ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా ఇవ్వాలని సీఈవో స్పష్టం చేశారు. రెండు రోజుల ముందు విచారణ ప్రాంతం, తేదీ, సమయం ఓటర్లకు తెలపాలన్నారు. నోటీసులకు వారం రోజుల్లో వివరణ ఇచ్చే గడువును కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, విచారణ, వివరణల నమోదు ప్రక్రియలపై జిల్లాల కలెక్టర్లతో సీఈవో సుదర్శన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.
నోమ్యాపింగ్, అనామలిస్ ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీలకు ఇవ్వాలని సీఈవో తెలిపారు. నోటీసుతో పాటు సమర్పించాల్సిన డాక్యుమెంట్లపై విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల వివరాలను ప్రతీవారం రాజకీయ పార్టీలకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సీఈవో జీఎస్ చారి పాల్గొన్నారు.

## రెస్టారంట్లపై అధికారుల దాడులు..

మొదటిపేజీ తరువాయి

కుళ్లిపోయిన కూరగాయలతో పాటు, గడువు ముగిసిన ఆహార పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఆహార పదార్థాల హ్యాండ్లింగ్, స్టోరేజ్‌లో నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించారు. ఈగలు, పురుగుల మధ్య అపరిశుభ్రమైన వాతావరణంలో వంటలు చేస్తున్నట్లు గమనించారు.
రెస్టారంట్లలో విక్రయిస్తున్న ఆహారంలో కల్తీ ఉందనే అనుమానంతో 11 ఆహార నమూనాలను సేకరించారు. వాటిని స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీకి పంపించారు. ల్యాబ్ నివేదిక ఆధారంగా సదరు నిర్వాహకులపై తదుపరి చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న రెస్టరంట్లకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో రాజీపడితే హోటళ్లను సీజ్ చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# కౌశిక్‌రెడ్డిపై అభియోగాలు వెనక్కి తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ఈ భేటీలో పలు పార్టీలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డిపై చేసిన అభియోగాలు తొలగించాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కడియం శ్రీహరిని ఉద్దేశించి చేయి చూపించి బెదిరించారని, అసభ్య పదజాలంతో దూషించారని కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ సభ్యులు రెండు అభియోగాలు మోపారు.
వీడియోలో సైగలు తప్ప వాయిస్ లేదని, ఇతర సభ్యుల వ్యాఖ్యలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. వివరణ చెప్పుకోవడానికి కౌశిక్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ సభ్యులు కోరారు. మరోవైపు.. సభా హుందాతనాన్ని గౌరవించాలని కాంగ్రెస్ సభ్యులు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దంటే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌశిక్‌రెడ్డిపై అభియోగాలు వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్, భాజపా సభ్యులు ప్రతిపాదించారు. ఎథిక్స్ కమిటీలో కూడా భాజపా, బీఆర్ఎస్ కలిసే పనిచేస్తున్నాయని కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. వచ్చే సమావేశానికి కౌశిక్‌రెడ్డి, కడియం శ్రీహరిని పిలవాలని ఎథిక్స్ కమిటీ నిర్ణయించింది.

# కౌశిక్‌రెడ్డిపై అభియోగాలు వెనక్కి తీసుకోవాలి: బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం, పార్టీలో లీకేజీలు కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉంది.ఇప్పుడిస్తున్న పింఛన్లను రూ.3 వేలకు పెంచాలి. 22ఏను రద్దు చేసి సమస్యలను పరిష్కరించాలి. ఉచితాలు క్రమంగా తగ్గించాలి. సీఎం రేవంత్‌రెడ్డి యువకుడు.. ఉత్సాహవంతుడు. ఆయనకు ఆటంకాలు సృష్టించవద్దు. స్వేచ్ఛగా పనిచేసుకోనివ్వాలి. ప్రస్తుతం సామాన్యుల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత లేదు. మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన పథకాలు కొనసాగిస్తూనే కొత్తవి కూడా అమలు చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రచారం ఇంకా ఎక్కువగా జరగాల్సిన అవసరం ఉంది" అని సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

## అర్వింద్‌పై బీజేపీ నేతల అసంతృప్తి.. నాంపల్లి కార్యాలయం ముట్టడికి పిలుపు

మొదటిపేజీ తరువాయి



జిల్లా బీజేపీలో ఒక్కసారిగా విభేదాలు భగ్గుమన్నాయి. ఎంపీ అర్వింద్ వ్యవహారంపై స్థానిక జిల్లా నేతలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. ఈ అంశమై ( శనివారం) రేకుంటలో బీజేపీ కౌన్సిలర్లు, ముఖ్యనేతలు కీలక సమావేశం నిర్వహించారు. అర్వింద్ వ్యవహారశైలికి నిరసనగా హైదరాబాద్ నాంపల్లి బీజేపీ కార్యాలయ ముట్టడికి చేయాలని తీర్మానించారు. దీంతో జిల్లా కాషాయదళంలో లుకలుకలు ఒక్కసారిగా బహిర్గతమయ్యాయి.
ఎంపీ అర్వింద్ జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణిని వెనుకేసుకురావడంపై నేతలంతా గుర్రుగా ఉన్నారు. ఈ విషయమై ఇదివరకే పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావుకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. దీంతో తీవ్ర అసహనం వ్యక్తం చేసిన నేతలు నాంపల్లి కార్యాలయ ముట్టడికి నిర్ణయం తీసుకున్నారు.

# ఆ ఫుడ్ ప్యాకెట్లపై 'రెడ్ మార్క్'..!

ప్యాక్ చేసిన ఆహార పదార్థాలపై ఆరోగ్య హెచ్చరికలు ముద్రించే విషయానికి సంబంధించి భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ కీలక విషయాన్ని ప్రతిపాదించింది. అధిక స్థాయిలో కొవ్వు, చక్కెర, ఉప్పు ఉందని తెలిసేలా ప్యాకెట్లపై ఎరుపు హెచ్చరిక గుర్తును ముద్రించాలని పేర్కొంది. సరైన ఆహార పదార్థాలను ఎంపిక చేసుకోవడంలో వినియోగదారులకు ఈ సమాచారం దోహదం చేస్తుందని తెలిపింది. ఈ మేరకు సుప్రీం కోర్టు కు సమర్పించిన అఫిడవిట్‌లో ఈ విషయాలు వెల్లడించింది. "ఆహార ఉత్పత్తిపై అధిక కొవ్వు, అధిక చక్కెర, అధిక ఉప్పు ఉందని తెలిసేలా హెచ్చరిక గుర్తు ఉండాలి. రెండు, అంతకన్నా ఎక్కువ ఆందోళన కలిగించే



పోషకాలు అధిక స్థాయిలో ఉన్నాయని వినియోగదారులు తేలికగా గుర్తించేందుకు వీలుగా షట్కోణ ఆకారంలో ఎరుపు రంగు గుర్తును ముద్రించాలి. ఇందుకోసం ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ 2024లో నిర్దేశించిన పోషకాల పరిమితులను పరిగణనలోకి తీసుకోవాలి" అని ఎఫ్ఎస్-ఎస్ఏఐ పేర్కొంది.

ప్యాక్ చేసిన ఆహార ఉత్పత్తులపై హెచ్చరిక గుర్తులను తప్పనిసరి చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ జే బీ పార్దీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఇటీవల విచారించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ధర్మాసనం.. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం కోరుకోవడం లేదా? అని ప్రశ్నించింది. సంబంధిత మార్గదర్శకాలకు సంబంధించి రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసిన నేపథ్యంలో భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ ఈ చర్యలకు ఉపక్రమించింది.

# ఎఫ్‌డీఏపై బాంబే హైకోర్టు ఆగ్రహం

ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అధికారుల తీరుపై ముంబై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ముంబయి క్రికెట్ అసోసియేషన్ ప్రాంగణంలో పనిచేస్తున్న ఐదు హోటళ్ల లైసెన్సులు రద్దు చేయడాన్ని తప్పుబట్టింది. ఆహార భద్రతా నిబంధనలను 88శాతం మాత్రమే పాటిస్తున్నాయనే కారణంతో వాటిని సీజ్ చేయడం సరైన చర్య కాదని పేర్కొంది. ఆ శాఖ అధికారులు ఎందుకు ఎప్పుడూ తొందరపాటు చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించింది. మీరేమైనా ప్రభువులమని.. ఏమైనా చేయగలమని అనుకుంటున్నారా?అని మండిపడింది. వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని సూచించింది.
ఈ విషయం గురించి ఇప్పటికే తాము పలుమార్లు



సూచించినా ఎఫ్‌డీఏ అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేదని జస్టిస్ రవీంద్ర ఘుగే, జస్టిస్ గౌతమ్ అంఖడ్‌లతో కూడిన ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. దీంతో ఐదు ఆహారశాలల లైసెన్సులను నిలిపివేస్తూ ఇచ్చిన ఉత్తర్వును ఎఫ్‌డీఏ ఉపసంహరించుకుంది.
అది ఆత్మకథనా.. కల్పిత గాథనా: సోనియా బుక్ వివాదంపై భాజపా
ఇటీవల ఎఫ్‌డీఏ అధికారులు ముంబయి క్రికెట్ అసోసియేషన్ ప్రాంగణంలోని పలు హోటళ్లలో తనిఖీలు చేపట్టారు. వాటిలో 88శాతం ఆహార పదార్థాలు భద్రతా నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని గుర్తించారు. అయితే వాటి నిర్వహణలో అపరిశుభ్రత, మూడో పక్షం కార్యకలాపాలు వంటి అవకతవకలు ఉన్నట్లు తేలడంతో నిలిపివేయాలని ఆదేశిస్తూ.. నోటీసులు జారీ చేశారు. ఈ విషయంపై ఎంసీఏ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.

# యువ క్రికెటర్లకు అండగా నిలుస్తాం: ఆర్థిక అంతరాలు తొలగించాలి.. కార్పొరేట్ సంస్థలకు బీసీసీఐ పిలుపు

యువ క్రీడాకారులలో ఉన్న ఆర్థిక అంతరాలను తొలగించి, వారికి మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు కెరీర్ భద్రతను అందించాల్సిన బాధ్యత కార్పొరేట్ సంస్థలపై ఉందని బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడు, ఆంధ్ర మాజీ కెప్టెన్ వి.చాముండేశ్వరినాథ్ తెలిపారు. హైదరాబాద్‌లోని లక్డికపూల్‌లో టీజీ26 టోర్నీ విజేతగా నిలిచిన హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ జట్టుకు ట్రూజన్ సోలార్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి యువ ప్లేయర్లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానికనగర గైడ్‌లను పరిశీలించడం
బీసీసీఐ సహకారంతో తొలిసారిగా తెలంగాణలో నిర్వహించిన టీజీ26 టోర్నీలో హైదరాబాద్ జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. ఈ టోర్నీలో ఆడిన మొత్తం 11




మ్యాచ్‌ల్లో ఏకంగా 10 విజయాలు సాధించి తిరుగులేని ఆధిపత్యంతో టైటిల్‌ను కైవసం చేసుకుంది. మైదానంలో అద్భుత ప్రదర్శనతో ట్రోఫీని ముద్దాడిన విజేత జట్టు సభ్యులను ట్రూజన్ సోలార్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. అంతేకాకుండా, విజేతగా నిలిచిన హైదరాబాద్ జట్టుకు రాబోయే మూడేళ్ల పాటు టైటిల్ స్పాన్సర్‌గా కొనసాగడానికి కూడా ట్రూజన్ సోలార్ నిర్ణయించిందని చాముండేశ్వరినాథ్ వెల్లడించారు.
భవిష్యత్తులో కేవలం క్రికెట్‌కే పరిమితం కాకుండా ఇతర క్రీడలకు కూడా తమ సంస్థ తరఫున మరింత ప్రోత్సాహం అందిస్తామని ట్రూజన్ సోలార్ పవర్ ఎండీ సీహెచ్. భవాని సురేష్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిభావంతులైన యువ క్రీడాకారులకు ఎప్పుడూ అండగా నిలుస్తూ, వారి క్రీడా స్వప్నాలు నెరవేరడానికి తమ వంతు

# ఓల్డ్ సిటీ మెట్రో పనులపై కీలక అప్ డేట్

హైదరాబాద్ ఓల్డ్ సిటీ మెట్రో రైల్ విస్తరణకు సంబంధించిన కీలక అప్ డేట్ ఇచ్చారు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్, హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ అదనపు ఎండీ అజిత్ రెడ్డి. 2026 ఆగస్టు 29న ఓల్డ్ సిటీ మెట్రోరైల్ పనులను పరిశీలించిన ఆయన.. అన్ని ప్రభుత్వ శాఖలు తమ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.
దారుష్షిఫా నుండి చాంద్రాయణ గుట్ట వరకు 7.5 కిలోమీటర్ల పరిధిలో జరుగుతున్న రోడ్ విస్తరణ పనులను మెట్రో రైల్ చీఫ్ ఇంజినీర్ ఎస్.భాస్కర్ రెడ్డి తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ మార్గంలో ప్రభావిత ఆస్తులు మొత్తం 888 కి గాను, ఇప్పటికే స్వాధీనం చేసుకున్న 833 ఆస్తులను వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన 55 ఆస్తులలో ఉన్న వారసత్వ కట్టడాలు, పురాతన భవనాలు వెంబడి మెట్రో రైల్ మార్గం విస్తరణకు చేపడుతున్న చర్యలను కూడా ఈ సందర్భంగా అధికారులతో చర్చించారు.
ఈ కారిడార్ లో ఉన్న విద్యుత్ తీగలు, స్తంభాలు, వాటర్ వర్క్స్ కి సంబంధించిన పైప్ లు, తదితర యుటిలిటీలు అడ్డంకిగా మారకుండా వాటిని సురక్షితంగా తరలించే



పనుల ఇంకా వేగవంతం చేయాలనీ అదనపు ఎండీ అజిత్ రెడ్డి తెలిపారు. భూసేకరణ పూర్తి అయిన ప్రభావిత ఆస్తుల తొలగింపు త్వరిత గతిన పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు.
ఓల్డ్ సిటీ మెట్రో విస్తరణ త్వరగా పూర్తి చేసి ప్రజలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచాల్సిందిగా సీఎం రేవంత్ ఆదేశాల మేరకు స్థానికులు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. మెట్రో పనుల పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారని అన్నారు. ఈ కారిడార్ లోని జరిగే మెట్రో పనులతో సంబంధం ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసి త్వరిత గతిన రైట్ అఫ్ వే (ఆర్ఓడబ్ల్యూ) వచ్చేలా కృషి చేయాలని సూచించారు.
అనేక సవాళ్ల మధ్య భూసేకరణకు విశేష కృషి చేసిన రెవెన్యూ అధికారులను ఆయన అభినందించారు. క్షేత్ర పర్యటనలో మెట్రో రైల్ స్పెషల్ ప్రాజెక్ట్ మేనేజర్ సి.వినోద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కే.శ్యామ్ మోహన్ రెడ్డి, డిప్యూటీ సీఈ టి.రామచంద్రన్, ప్రాజెక్ట్ మేనేజర్ కే.నరసింగ రావు, భూసేకరణ డీజీఎం వి.ప్రవీణ్ కుమార్, జీహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కే.సత్యనారాయణ, మెట్రో వాటర్ వర్క్స్ అధికారులు, హెచ్ఎంఆర్ఎల్ అధికారులు పాల్గొన్నారు.

## జీ.వో 97పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు..

మొదటిపేజీ తరువాయి

పాలిటెక్నిక్ విద్యార్థులను టెక్నికల్ ఎడ్యుకేషన్ పరిధిలోనే ఉంచాలని సూచించారు. మాజీ విద్యా శాఖ మంత్రిగా తనకున్న అనుభవంతో చెప్తున్నానని.. స్కిల్ యూనివర్సిటీలో కలపడం వల్ల ఉపాధి అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆలోచన మంచిదైనా, విద్యార్థులలో భయం ఉందన్నారు. 97 జీవో రద్దు చేయాలని ప్రభుత్వానికి, ముఖ్యంగా సీఎం రేవంత్ ను కోరుతున్నట్లు చెప్పారు.

## తలుపు తెరిచి చూస్తే ఇంటి ముందు మనిషి వెన్నెముక.. నిర్మల్ జిల్లాలో క్షుద్ర పూజల కలకలం.

నిర్మల్ జిల్లాలో క్షుద్ర పూజల కలకలం రేగింది. ఒక కుటుంబం నిద్రలోనించి మేల్కొని తలుపు తెరిచి చూస్తే పొద్దు పొద్దున ఇంటి ముందు మనిషి వెన్నెముక కనిపించడం తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. క్షుద్రపూజలతో ఒక్కసారిగా దస్తురాబాద్ మండలంలోని దేవునిగూడెం గ్రామం భయాందోళనలో మునిగిపోయింది.
దేవునిగూడెం గ్రామంలో ఓ ఇంటి ముందు క్షుద్ర పూజలు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ ఇంటి ముందు గురువారం (ఆగస్టు 27) రాత్రి కొబ్బరికాయలు, మానవుని వెన్నెముక, నిమ్మకాయలు జిల్లేడు, మర్రి, రాయి, బొమ్మిడి ఆకులను ఓ కర్రకు కట్టి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారు. ఆ ఇంటి యజమాని తెల్లవారు లేచి చూసేసరికి క్షుద్రపూజల ఆనవాలు కనిపించడంతో భయాందోళనకు గురయ్యారు. ఞఅఎవడ ఝుశ్రీవఅఝుతీం
ఈ ఘటన స్థానికంగా గ్రామంలో కలకలం సృష్టించింది. క్షుద్ర పూజల పై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచికి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు గ్రామస్తులు. విచారణ జరిపి క్షుద్రపూజలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు.
గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. మనిషి అంతరిక్షంలోకి వెళ్తున్న రోజుల్లో క్షుద్రపూజలు అంటూ జనాలను భయపెట్టడం పద్ధతి కాదని అన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీసులకు సహకరిస్తామని చెప్పారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 30, 2026
www.trinetnews.com

# బన్సీలాల్‌పేట్‌లో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

**కాంగ్రెస్ కండువా కప్పుకున్న పలువురు నూతన సభ్యులు**

**డా. కోట నీలిమ, కె. దీపక్ జాను సమక్షంలో పార్టీలో చేరిక**

హైదరాబాద్, సనత్‌నగర్, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 29:

నియోజకవర్గంలోని బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరింది. జబ్బర్ కాంప్లెక్స్ వద్ద శనివారం నిర్వహించిన కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ డివిజన్‌కు చెందిన పలువురు నూతన సభ్యులు జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీ సునీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై.ఎం. విజయ్ కుమార్ గారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సనత్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, ఏఐసీసీ సభ్యురాలు డా. కోట నీలిమ గారు, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె. దీపక్ జాను గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నూతన సభ్యులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, రాహుల్ గాంధీ గారి నాయకత్వం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంపై పూర్తి విశ్వాసంతోనే పార్టీలో చేరుతున్నట్లు నూతన సభ్యులు





తెలిపారు.

పార్టీలో చేరిన వారు

సిహెచ్. శివకుమార్, సిహెచ్. లింగమూర్తి, జి. ఎల్లేష్, ఎం. శ్రీధర్, పి. ప్రవీణ్ చారి, సిహెచ్. వెంకట్ రెడ్డి, ఎం. నవీన్, ఎల్. వీరస్వామి, ఏ. రాజు, ఏ. అంజయ్య, కె. సూర్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు**

బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు జి.ఎల్. రమేష్ బాబు, పద్మారావునగర్ డివిజన్ అధ్యక్షుడు మెరుగు జగదీశ్వర్, బన్సీలాల్‌పేట్ డివిజన్ ఎస్సీ సెల్ చైర్మన్ ఏ. మహేష్, పీసీసీ మాజీ కార్యదర్శి మల్లం రమేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సికింద్రాబాద్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ కృపా ప్రసాద్, ఎస్సీ సెల్ సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కొండల్, డీసీ ఉపాధ్యక్షుడు డి. శ్రీనివాస్, డీసీ ప్రధాన కార్యదర్శి వి.ఎస్. నారాయణ, సికింద్రాబాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె. రాజశేఖర్ రావు

అనసూయ, భాగ్యమ్మ, ఎం. యాదవ్ చారి, మామిడాల బాలకృష్ణ, సుమన్, దినేష్ కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. సునీల్, కొండ్రు రమేష్, వినయ్, పాండు, హేమంత్ జి., శ్యామ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాబోయే సంవత్సర కాలంలో వివాదరహిత భూములకు పట్టాలు అందజేస్తాం


**-తుంగతుర్తి నియోజకవర్గంలో 1044 ఎకరాలకు పాస్ బుక్ పట్టాల పంపిణీ**

**-హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

సూర్యాపేట, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:

రానున్న సంవత్సర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వివాద రహిత భూములన్నిటీని (ప్రతి అంగుళం) సర్వే చేసి భూ ఆసాములకు పట్టాలు ఇస్తామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనకల్ మండల కేంద్రంలో నూతనకల్, మద్దిరాల మండలాలకు సంబంధించి దశాబ్దాల తరబడి పెండింగ్ లో ఉన్న 15 గ్రామాల లోని 1061 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. సాగు చేసుకుంటున్న భూములకు ఏళ్ళ తరబడిగా పట్టాలు లేక రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, దాని ద్వారా వివాద రహిత భూములన్నింటికీ పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రతి అంగుళం భూమిని అధికారులు సర్వే చేసి నిజమైన ఆసాములకు హక్కు పత్రాలు అందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో మొదటి విడతన 70 గ్రామాలను ఎంపిక చేసుకొని సర్వే చేయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో




పలుచోట్ల రెవెన్యూ, దేవాదాయ, అసైన్డ్ భూములు కబ్జాకు గురవుతుండడం తమ దృష్టికి వచ్చిందని, వీటిని అరికట్టేందుకు తాము కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రానున్న సంవత్సరకాలంలో ప్రతి అంగుళాన్ని సర్వే చేస్తామని, వివాదారహిత భూములన్నింటికీ పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తామని పునరుద్ఘాటించారు. పంచాయతీలేని భూములకు, భూములున్న ఆసాములు అందరికీ పట్టాలిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టాలు ఇవ్వలేదని, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి జనం బ్రహ్మ రథం పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 5500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, మూడవ, నాలుగో విడతల్లో కూడా ఇస్తామని ప్రకటించారు.

**రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి**

దశాబ్దాల రైతుల సమస్యలకు పరిష్కారం పట్టాలు ఇవ్వడమని రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 5 లక్షల రూపాయలు ఇచ్చిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 36వేల కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, మరో 200 కోట్ల రూపాయల ప్రతిపాదనలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే సూర్యాపేట నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు డబుల్ రోడ్లను వేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను ఎట్టి పరిస్థితులలో ఆపమని, గుడిసె ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి గుడిశెలేని తెలంగాణగా మారుస్తామని అన్నారు.

తుంగతుర్తి నియోజకవర్గానికి అదనపు ఇండ్లు, రోడ్లు మంజూరు చేయండి

తుంగతుర్తి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రోడ్లను మంజూరు చేయాలని, అదనంగా ఇండ్లు మంజూరు చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు విజ్ఞప్తి చేశారు. పొలాలను సాగు చేసుకుంటున్న రైతులకు హక్కులు లేనందువల్ల ఎన్నో బాధలకు గురయ్యారని, అలాంటి 60 సంవత్సరాల సమస్య తీర్చినందుకు రెవెన్యూ మంత్రికి రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. భూమి అనేది రైతుకు ఆత్మ గౌరవం అని, భూమి హక్కు లేకుంటే గుర్తింపు ఉండదని అన్నారు.

**1044 ఎకరాలకు పట్టాల పంపిణీ**

నూతనకల్, మద్దిరాల మండలాలలో 1060 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాల పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. వివిధ కారణాలతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ఇందులో భాగంగా నూతనకల్, మద్దిరాల మండలాలలోని 15 గ్రామాలలో 3000 ఎకరాలకు పైగా భూములన్ని సర్వే చేసి పరిశీలించి రైతుల పొలాల వద్దకు వెళ్లి వారికి నోటీసులు ఇచ్చిన పిదప ముసాయిదా అర్హుల జాబితాను ప్రకటించడం జరిగిందని వెల్లడించారు. సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. వీటితోపాటు భూభారతి కింద రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు కూడా ఇస్తున్నామని, ఖాతాలు లేని వారికి కూడా కొత్తగా ఖాతాలు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, సిసిఎల్ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, ల్యాండ్ సర్వీస్ సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ హరి సింగ్, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న లతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్లు, వివిధ శాఖల అధికారులు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు దిశానిర్దేశం... ఎమ్మెల్యేను అభినందించిన సీఎం చంద్రబాబు



ఆమదాలవలస గ్రామీణం: పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడంలో ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను సీఎం చంద్రబాబు అభినందించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన నాయకులు, కార్యకర్తల శిక్షణ తరగతుల్లో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ సిద్ధాంతాలు, క్రమశిక్షణపై తమ అనుభవాలను వివరించారు. ఈ శిక్షణ తరగతుల్లో బోధకులుగా పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించి.. ప్రశంసా పత్రాలు అందించారు. శిక్షణ తరగతులకు బోధకులుగా హాజరై, పార్టీ క్రమశిక్షణ, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కార్యకర్తలకు సమర్థంగా అవగాహన కల్పించిన ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించి.. అభినందించారు.

## విషం తాగి ఎంబీబీఎస్ విద్యార్థిని బలవన్మరణం.. హైదరాబాద్‌లో ఘటన

హైదరాబాద్: ఎంబీబీఎస్ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. విషం తాగి ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో చోటుచేసుకుంది. మృతురాలిని కర్నూలుకు చెందిన ప్రముఖ వ్యాపారి రామ్మోహన్‌రెడ్డి ఏకైక కుమార్తె యశ్వితగా గుర్తించారు. ఆమె ఆరు నెలలుగా హైదరాబాద్‌లో ఉంటూ నీట్ పీజీ పరీక్షకు సిద్ధమవుతోంది. ఒక్కగానొక్క కుమార్తె మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. యశ్విత మృతికి కారణాలు తెలియరాలేదు.

## మహిళను చంపి.. రైల్లో వదిలేసిన ఘటన.. అస్సాంలో నిందితుల అరెస్టు



చెన్నై-దిల్లీ రైలులో ఓ సూట్‌కేస్‌లో మానవ శరీర భాగాలు లభించిన కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. దర్యాప్తులో భాగంగా మూడు వందలకు పైగా సీసీ కెమెరాలను పరిశీలించిన అధికారులు.. అస్సాంలో తలదాచుకున్న నిందితులను అరెస్టు చేశారు.

అస్సాంలోని దక్షిణ్ కృష్ణాపుర్‌కు చెందిన మాణిక్, భాగమతి దంపతులు కొన్నేళ్లుగా చెన్నైలో నివాసం ఉంటున్నారు. ఆగస్టు 5న తమిళనాడు ఎక్స్‌ప్రెస్ ఎక్కి.. ఓ సూట్‌కేసును బోగీలో వదిలి వెళ్లి దిగిపోయారు. ఆగ్రా కంటోన్మెంట్ రైల్వే స్టేషన్‌కు రైలు చేరుకున్న తర్వాత.. బోగీలో దుర్వాసన వస్తున్నట్లు ప్రయాణికులు ఫిర్యాదు చేశారు. తనిఖీలు నిర్వహించిన జీఆర్‌పీ పోలీసులు.. ఆ సూట్‌కేసును తెరచి చూడగా అందులో మానవ శరీర భాగాలు కనిపించాయి. దీనిపై చెన్నై పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీసీ కెమెరాలు పరిశీలించిన అధికారులు ఇద్దరు వ్యక్తులు ఓ సూట్‌కేసుతో అదే రైలు ఎక్కినట్లు గుర్తించారు.

చెన్నైలో వారు ఉండే నివాసాన్ని గుర్తించి సోదాలు నిర్వహించారు. అక్కడ కుళ్లిన స్థితిలో రెండు శరీర భాగాలు గుర్తించారు. అవి ఒడిశాలోని జగత్‌సింగ్‌పుర్‌కు చెందిన మహిళవిగా (నిషా) నిర్ధరించారు. ఆమె కూడా మాణిక్ దంపతులతో కలిసే ఉంటుందని తెలుసుకున్నారు. అయితే, హత్యకు గల కారణాలు తెలియలేదని, దర్యాప్తు చేస్తున్నామని తాంబరం పోలీసులు వెల్లడించారు

# క్రీడా స్ఫూర్తితో హాలియాలో ఘనంగా క్రీడా దినోత్సవం





నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్

హాలియా: హాకీ దిగ్గజం, భారత హాకీ పితామహుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని హాలియా మున్సిపాలిటీ పరిధిలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రత్యేక ర్యాలీ చేపట్టారు.

హాలియా బస్టాండ్ నుంచి ప్రధాన కూడలి వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ ర్యాలీని శ్రీ శ్లోక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ కుకుడాల ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, ఐక్యత వంటి లక్షణాలు పెంపొందుతాయని అన్నారు.

కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, సిహెచ్ డొమినిక్, రాంబాబు, మండల అధ్యక్షులు బుయ్య పరమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మంగ్య నాయక్, అనిల్, కిరణ్ కుమార్, పర్వతాలు, పరమేష్, నయూం, సీనియర్ క్రీడాకారులు ఎండి అన్వర్ ఖాన్, కోటేష్, పిల్లి నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఘన సన్మానం



నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్

హాలియా: జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి హాలియా ప్రాంతానికి పేరు తీసుకువచ్చిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. అనుముల మండలం హాలియాలోని శ్రీ శ్లోక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ క్రీడాకారులను అభినందించి సత్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్లోక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు హాజరై క్రీడాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తమ ప్రతిభను మరింతగా మెరుగుపరుచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల జీవితంలో క్రీడల ప్రాధాన్యత ఎంతో గొప్పదని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో రాణించే విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాధ్య, డైరెక్టర్ గుజ్జర్ నవీన్ కుమార్, సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు అనువాదం:

**మణికుమార్ క్రికెట్ క్లబ్‌కు 5 వికెట్ల విజయం**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా మణికుమార్ క్రికెట్ క్లబ్, న్యూ స్టార్స్ క్రికెట్ క్లబ్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది.ప్రతీక్ రాజనేని, కనుకుంట్ల శేఖర్ బాబు, కొంగరి శ్రీ విధాత్, వేదాస్ వురాడి అద్భుతమైన సమష్టి ప్రదర్శనతో మణికుమార్ క్రికెట్ క్లబ్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.





టాస్ గెలిచిన న్యూ స్టార్స్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుని 47.5 ఓవర్లలో 135 పరుగులకు ఆలౌటైంది. మణికుమార్ క్రికెట్ క్లబ్ బౌలర్లలో ప్రతీక్ రాజనేని 8.5 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టగా, కనుకుంట్ల శేఖర్ బాబు 10 ఓవర్లలో 20 పరుగులు ఇచ్చి 3 వికెట్లు సాధించారు.

136 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన మణికుమార్ క్రికెట్ క్లబ్ 39.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 138 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. కొంగరి శ్రీ విధాత్ 100 బంతుల్లో 4 ఫోర్లతో 37 పరుగులు చేయగా, వేదాస్ వురాడి 54 బంతుల్లో 6 ఫోర్లతో 32 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. దీంతో మణికుమార్ క్రికెట్ క్లబ్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సభ్యుడు, మణికుమార్ క్రికెట్ క్లబ్ కార్యదర్శి కృష్ణ చతుర్వేదుల, క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి ప్రాతూరి లక్ష్మీ ప్రియదర్శిని జట్టు సమష్టి కృషిని అభినందించారు. మణికుమార్ క్రికెట్ క్లబ్ సంయుక్త కార్యదర్శి చతుర్వేదుల రవితేజ్ క్రీడాకారులకు ట్రోఫీలను అందజేశారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 30, 2026
www.trinetnews.com

# ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాలు సహకరించాలి..

- అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకుంటాం..
- పెరుగుతున్న జనాభా కు అనుకూలంగా సౌకర్యాలు..
- గోదావరి పుష్కరాలకు మరో 40కోట్ల రూపాయలు..
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:** ధర్మపురి క్షేత్రంలోని ఉగ్ర నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, ఆలయ అభివృద్ధిలో భాగంగా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు తీసుకొని అమలు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉన్న ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం పునర్ నిర్మాణంపై సమీక్ష సమావేశం శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రజాభిప్రాయ సేకరణ, సమీక్ష సమావేశం నిర్వహించారు.

సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జగిత్యాల జిల్లా గంధ్రాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ధర్మపురి ఆలయ ఈవో



శ్రీనివాస్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, ధర్మపురి పేద బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న అన్ని ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు నిధులు కేటాయించాలని అన్నారు.

బాసర, కాళేశ్వరం, భద్రాచలంతో ధర్మపురి క్షేత్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి గారు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ధర్మపురిలోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం చేస్తామని తెలిపారు.

పునర్ నిర్మాణం కోరకు ప్రభుత్వం రూ. 10కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ధర్మపురి లోని యోగ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కేంద్రం పరిధిలో ఉన్న నేపథ్యంలో మొదట ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి వివరించారు.



ధర్మపురి అగ్రహారం బ్రాహ్మణులు, వేద పండితులతో పాటు పట్టణ ప్రజల అభిప్రాయాలను తీసుకొని ముందుకు సాగుతామని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ఆలయాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు.

గోదావరి పుష్కరాలకు ధర్మపురి నియోజకవర్గానికి ఇప్పటికీ ప్రభుత్వం రూ. 117 కోట్లు కేటాయించింది మంత్రి తెలిపారు. రూ. 40 కోట్లు బైపాస్ రోడ్లు, పుష్కర ఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు విడుదల కానున్నయని మంత్రి తెలిపారు.

దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణం రూ. 10 కోట్లతో చేపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న యోగా నరసింహ స్వామి ఆలయ ప్రతిష్టకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. స్థపతి ప్రసాద్ ఈ సందర్భంగా పునర్నిర్మాణ వివరాలను వివరించారు.

# సెప్టెంబర్ 12న లోక్ అదాలత్

- జిల్లా సెషన్స్ జడ్జ్ ఆర్. సుదర్శన్ వెల్లడి

సెప్టెంబర్ 12వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో రాజీ అయ్యే అవకాశం ఉన్న కేసులతో పరిష్కరించే వీలున్న కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని డిస్టిక్ సెషన్స్ జడ్జ్ ఆర్. సుదర్శన్ అన్నారు.

సిద్దిపేట జిల్లా కోర్టు లో జిల్లా సెషన్స్ జడ్జి ఆర్ సుదర్శన్ జిల్లా అదనపు న్యాయమూర్తి జయప్రసాద్, జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ కార్యదర్శి సౌజన్యతో కలిసి శనివారం ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడుతూ, సెప్టెంబర్ 12వ తేదీన జిల్లా కోర్టుతో పాటు సిద్దిపేట జిల్లా లోని దుబ్బాక గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ లో గల కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీ ద్వారా పరిష్కరించదగ్గ కేసులను పరిష్కరించడం జరుగుతుంది. కాబట్టి కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని కేసులను పరిష్కరించుకోవాలని




అన్నారు. ఈ సంవత్సరం మార్చి నెలలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా 756 కేసులు పరిష్కరించడం జరిగిందని. వాటిలో మోటార్ వాహనాల సంబంధించిన కేసులో 92 లక్షల 26 వేల నష్టపరిహారం ఇప్పించడం జరిగిందని బ్యాంకు కేసులకు సంబంధించి 30 లక్షల 32 వేల రూపాయలు సెటిల్ చేయడం జరిగిందని అన్నారు. జూన్ లో జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా 814 కేసులు పరిష్కారమయ్యాయని వీటిలో మోటర్ వాహనాలకు సంబంధించిన కేసులో 78 లక్షల 65000 రూపాయల నష్టపరిహారం ఇప్పించడం జరిగిందని, బ్యాంకు కేసులకు సంబంధించి 5 లక్షల 77 వేల రూపాయల సెటిల్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు. ఇవే కాకుండా జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ ద్వారా పోక్సో కేసులలో బాధితులకు 25 లక్షల రూపాయల అవార్డు కాగా 4 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు.

సెప్టెంబర్ 12వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ద్వారా పరిష్కరించేందుకు 1776 కేసులను గుర్తించడం జరిగిందని వాటిలో 518 మందికి ఇప్పటికే నోటీసులు జారీ చేయడం జరిగిందని, చెక్ బౌన్స్ సంబంధించిన 1323 కేసులను గుర్తించి నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. కావున సెప్టెంబర్ 12వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పరిష్కరించే వీలున్న కేసుల కు సంబంధించిన కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఈ సందర్భంగా జిల్లా సెషన్స్ జడ్జి సూచించారు.

## పూర్ణకుంభంతో శ్రీ పశుపతినాథ్ ఆలయానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన స్వాగతం

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వేద ఆశీర్వచనాలు : శివ శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి

**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:** తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం హనుమకొండ ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్‌లోని శ్రీ పశు పతినాథ దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆలయ అర్చకులు శివశ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వేద మంత్రోచ్చారణల మధ్య మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనానికి తీసుకెళ్లారు. అనంతరం శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శ్రీ పశుపతినాథ స్వామివారికి ప్రత్యేక అర్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజల అనంతరం మంత్రికి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని



ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషికి శ్రీ పశుపతినాథ స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేయాలని వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ పశుపతినాథ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, చెరువులు, కుంటలు నిండాలని, రైతులకు సాగునీరు సమృద్ధిగా అందాలని ఆకాంక్షించారు. పాడిపంటలు సమృద్ధిగా పండి రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని




స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించాలని మంత్రి ఆకాంక్షించారు. శ్రీ పశు పతినాథ స్వామివారి దర్శనం చేసుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రికి దేవస్థానం విశిష్టత, స్వామివారి ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మంత్రిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భవనారుషి, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ల తుది గడు వు ఆగస్టు 31

- అర్హులను అధికారులే గుర్తించాలి
- గడువు మీరిన తరవాత
- దరఖాస్తులు వస్తే పంచాయితీ కార్యదర్శులపై చర్యలు

**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:** చేయూత పెన్షన్ల దరఖాస్తులకు ఆగస్టు 31లో తుది గడవుస్తోందని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సి. రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని అర్హులైన వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగులు చేనేత కార్మికులు గీతా కార్మికులు పైలేరియా అలాగే డయాలసిస్ వ్యాధిగ్రస్తులు చేయూత పథకం


పత్రికా ప్రకటన

కింద ఈ నెల 31 లోగా దరఖాస్తులు సమర్పించుకోవాలని ఆయన కోరారు. అలాగే మునిసిపాలిటీలలో వార్డ్ ఆఫీసర్లు గ్రామాలలో పంచాయితీ కార్యదర్శులు తమ పరిధిలోని అర్హులైన వారిని గుర్తించి దరఖాస్తు చేశారో లేదో విచారించాలని ఒకవేళ దరఖాస్తు చేయని వారిని నుండి దరఖాస్తులు స్వీకరించి ఆన్లైన్ సెట్లో నమోదు చేయించాలని స్పష్టం చేశారు. గడువు మీరిన తర్వాత అర్హులైన వారి నుండి జిల్లా కేంద్రముకు దరఖాస్తులు వస్తే దానికి వార్డు ఆఫీసర్లు గ్రామపంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని, శాఖపరమైన చర్యలు వారిపై తప్పవని ఆయన హెచ్చరించారు. అందువల్ల సదరు అధికారులు పెన్షన్ల విషయమై జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు. ఎంపీడీవోలు, గ్రామ సమైక్య సంఘం అధ్యక్షులు, వార్డ్ ఆఫీసర్లు, పంచాయితీ కార్యదర్శులు పెన్షన్ల విషయములో అర్హులైన గుర్తించి దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని కోరారు.

## రైతు బీమాను కొనసాగించాలి మంత్రి పొన్నం ప్రభాకర్ కు

- రైతు కుటుంబాలకు భరోసాగా రైతు భీమా : హింగే భాస్కర్

**ఎల్కతుర్తి, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ కలిసి రైతు బీమా పథకంపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు బీమా పథకంపై రైతుల్లో నెలకొన్న ఆందోళనలు, అనుమానాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రైతు కుటుంబాలకు ఎంతో భరోసాగా ఉన్న రైతు బీమా పథకాన్ని ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించాలని కోరారు. పథకానికి సంబంధించి రైతుల్లో నెలకొన్న సందేహాలను ప్రభుత్వం వెంటనే నివృత్తి చేసి స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రైతు కుటుంబానికి ప్రధాన ఆధారమైన వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణించినప్పుడు ఆ కుటుంబానికి రైతు బీమా ఆర్థికంగా ఎంతో అండగా నిలుస్తుందని హింగే భాస్కర్ పేర్కొన్నారు. రైతు కుటుంబాలకు రక్షణగా నిలిచే ఈ పథకం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం



చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. "రైతు బీమా అనేది రైతు కుటుంబాలకు కేవలం ఒక పథకం కాదు.. ఆపద సమయంలో ఆ కుటుంబానికి అండగా నిలిచే రక్షణ కవచం. రైతుల ఆందోళనను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, రైతు బీమాను నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలి" అని హింగే భాస్కర్ కోరారు. రైతుల సమస్యను ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతు బీమా పథకంపై స్పష్టత కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను తెలంగాణ రైతు రక్షణ సమితి తరఫున విజ్ఞప్తి చేశారు. రైతు కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## శ్రీ పశుపతినాథ స్వామిని దర్శించుకున్న ఏసీపీ ప్రశాంత్ రెడ్డి

- ఉన్నత పదవులు అధిరోహించాలి: సదానిరంజన్ సిద్ధాంతి

**ఎల్కతుర్తి ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్‌లోని ప్రసిద్ధ శ్రీ పశుపతినాథ దేవస్థానాన్ని ఏసీపీ ప్రశాంత్ రెడ్డి శనివారం సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో ఆయనకు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఏసీపీ ప్రశాంత్ రెడ్డికి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు తెలిపారు. ఈ సందర్భంగా సదా నిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ముందుకు సాగుతున్న ఏసీపీ ప్రశాంత్ రెడ్డి సేవలను అభినందించారు. ప్రజలతో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం, ఆత్మీయ అనుబంధం అభినందనీయమన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు భరోసా కల్పించేందుకు ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజల పట్ల బాధ్యతతో, అంకితభావంతో పనిచేస్తూ పోలీస్ డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తీసుకువస్తున్నారని కొనియాడారు. ఏసీపీ ప్రశాంత్ రెడ్డి భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేసే



అవకాశం కలగాలని శ్రీ పశుపతినాథ స్వామివారిని ప్రార్థించినట్లు సదా నిరంజన్ సిద్ధాంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆలయ విశిష్టత, స్వామివారి పూజా కార్యక్రమాల గురించి అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై కూడా వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భవనారుషి, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా ఎంపికలు సెప్టెంబర్ 9న

**ఎల్కతుర్తి ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎంఈఓ చదువుల సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల సెక్రటరీ ఎం. ధనలక్ష్మి అధ్యక్షతన ఎస్‌జీఎఫ్ సమావేశం కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్‌లో నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన పీడీలు, పీఈటీలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించనున్న అండర్-14, అండర్-17 బాలబాలికల కబడ్డీ, కోకో క్రీడలకు సంబంధించి సెలక్షన్స్ నిర్వహించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 9న కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్‌లో మండల స్థాయి క్రీడా ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఉదయం 9 గంటలలోపు సెలక్షన్స్ వేదిక వద్ద రిపోర్ట్



చేయాలని ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఎం. ధనలక్ష్మి సూచించారు. సెలక్షన్స్‌కు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ నంబర్, పాన్ నంబర్ వెంట తీసుకురావాలని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. సమావేశంలో పీడీలు, పీఈటీలు బి. సుధాకర్, జి. శ్రీకాంత్, ఆర్. ఉదయ్, కె. తిరుపతి, సిహెచ్. పూర్ణిమ, టి. రాములు, జి. ప్రేమ ప్రసాద్‌రావు, ఎం. ఉషారాణి, ప్రభావతి, బి. స్వరూప, బి. కిరణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హవీలా

**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:** తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని తెలుగు భాష గొప్పతనాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భద్రాచలం డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హవీలా అన్నారు.

శనివారం నాడు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమకర్త గిడుగు రామ్మూర్తి పంతులు గారి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగు భాషను నిత్యజీవితంలో విరివిగా ఉపయోగిస్తూ దాని పరిరక్షణకు పాటుపడాలని ఆమె అన్నారు.

గిడుగు రామ్మూర్తి జీవితం మొత్తం తెలుగు భాష సాహిత్యానికి అంకితం చేశారని, నాటివారి స్ఫూర్తి నేడు మనకు మార్గదర్శకమని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీను, బాటనీ విభాగాధిపతి డాక్టర్ నాగ సమీరా, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఆదివారం ఆగస్ట్ 30, 2026

www.trinetnews.com

# విద్యార్థులు సవాళ్లను స్వీకరించి ఉన్నత లక్ష్యాలను సాధించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**





ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:
విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా స్వీకరించి, సరైన మార్గంలో పయనిస్తూ తమ లక్ష్యాలను సాధించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడి పేటలో గల కేంద్రీయ విద్యాలయంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ గతంతో పోల్చితే కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల సంఖ్య దాదాపు రెట్టింపు కావడం సంతోషంగా ఉందని, ప్రస్తుతం 600 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. వివిధ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక నేపథ్యాలకు చెందిన విద్యార్థులు ఒకే వేదికపై కలిసి చదువుకోవడం, పరస్పరం నేర్చుకోవడం వల్ల వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పాఠ్యాంశాలతో పాటు క్రీడలు, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థులలో సమగ్ర వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పాఠశాల జీవితం భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసే వేదిక అని తెలిపారు. జీవితంలో లక్ష్యాలను సాధించడం కొరకు సరైన మార్గంలో పయనించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. విద్యతో పాటు సంగీతం, నృత్యం, క్రీడలు, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వివిధ రంగాలలో పాల్గొనడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుందని తెలిపారు.

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాలలో చిన్న వయసు నుంచే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం అభినందనీయమని, జీవితంలోని ప్రతి రంగంలోనూ నాయకత్వ లక్షణాలు అవసరమని తెలిపారు. 5--6 సంవత్సరాల వయసు నుండి పిల్లలలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, క్రమశిక్షణ, బాధ్యతాయుత భావనలను పెంపొందించాలని తెలిపారు. కేంద్ర విద్యాలయాల విధానం దేశవ్యాప్తంగా విద్యార్థులకు బహుభాషా, బహుసాంస్కృతిక, బహుప్రాంతీయ వాతావరణాన్ని కల్పిస్తుందని, కుల, మత, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, సహాయక వాతావరణాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకూడదని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబంతో పాటు గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా, దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను మంచి విద్యాసంస్థలలో చదివిస్తున్నారని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బి టి పి ఎస్ బూడిద ప్రజల పాలిట శాపం....?



ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం – మణుగూరు మండలాల సరిహద్దులో నిర్మించిన బిటిపిఎస్ మొదలైన ప్రారంభ రోజుల్లో పరిసర గ్రామ ప్రజల మనసుల్లో ఎన్నో ఆశలతో, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందనే కోరికతో, భూమిని త్యాగం చేసిన రైతు కుటుంబాల్లో ఉద్యోగ ఆశలతో తమ జీవితాన్ని సుస్థిరం చేసుకోవాలని కోరికలతో మొదలైంది. కానీ నేడు బి టి పి ఎస్ అనే పరిశ్రమ వారి పాలిట విషపు వలయంగా, కాలుష్యమైన దైనందిన జీవితాన్ని ప్రసాదంగా అందించింది. అనేకమార్లు ఉన్నతాధికారులతో, వాతావరణ కాలుష్య మండలి కమిటీకి ప్రభావిత గ్రామ ప్రజలు ,యువత ఫిర్యాదు చేయడం జరిగింది. పొల్యూషన్ బోర్డుకు కాలుష్యంపై ఫిర్యాదు చేయగా దానికి స్పందనగా పొల్యూషన్ బోర్డు హైదరాబాద్లో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఆ సమావేశంలో పొల్యూషన్ బోర్డు వారే బి టి పి ఎస్ సీఈవో బిచ్చన్న నాయక్ కి కాలుష్య స్థాయిలు భయంకరంగా, ప్రమాదకరంగా ఉన్నాయని స్పష్టంగా తెలిపారు. దానికి సీఈఓ "రెండు నెలల్లో కాలుష్యాన్ని అదుపులోకి తెస్తాం" అని హామీ ఇచ్చారు. కొన్ని రోజులు కాలుష్యం తగ్గినట్టు అనిపించినా, ఇటీవలి రోజుల్లో కాలుష్యం ఇంతకుముందు కంటే కూడా భారీగా పెరిగిపోతోంది. పొల్యూషన్ బోర్డు హెచ్చరించినా, సీఈఓ హామీ ఇచ్చినా ఫలితం శూన్యం. ఇక పరిసర ప్రభావిత గ్రామాల్లోని ప్రజలు యువత మరింత చైతన్యంతో ఉంటే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు రాదని, ఈ పరిస్థితిపై ఏం చేయగలమో అందరం కలిసి ఆలోచించాలని తదుపరి కార్యాచరణ కోసం అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలని దృఢ నిశ్చయంతో, భవిష్యత్తు తరాలకైనా కాలుష్య రహితమైన వాతావరణాన్ని అందించే ఉద్దేశంతో త్వరలో ప్రభావిత ప్రాంతాల ప్రజలు యువత ఒక కార్యాచరణను సిద్ధం చేసుకోబోతున్నట్లు తెలిసింది. ప్రజల కష్టాలను తెలుసుకొని పరిశ్రమ అధికారులు మేల్కొని తప్పులను సరిదిద్దుకుంటారో లేదో వేచి చూడాలి మరి.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి,

**•తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,**





ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:
ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓ. లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి 1 లక్ష 70 వేల 967 నోటీసుల జనరేట్ చేయబడి 32 వేల 183 నోటీసులు జారీ చేసి యాప్ లో వివరాలు నవీకరించడం జరిగిందని తెలిపారు. 394 నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు తేనెలొలికే భాష.. తరతరాలకు అందిద్దాం : ప్రముఖ కవి ఎర్రప్రగడ రామ్మూర్తి.



ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:
తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రముఖ కవి, ప్రముఖ పత్రికల కాలమిస్ట్ ఎర్రప్రగడ రామ్మూర్తి పినపాక నందు స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. తెలుగు భాషకు గొప్ప చరిత్ర, సాహిత్య సంపద, సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయని, వాటిని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రస్తుత కాలంలో ఇతర భాషల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో తెలుగు భాష ప్రాధాన్యతను తగ్గించకుండా నిత్య జీవితంలో విరివిగా ఉపయోగించాలని కోరారు. ఇంటి నుంచి పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, సామాజిక కార్యక్రమాల వరకు సాధ్యమైనంత ఎక్కువగా తెలుగులో మాట్లాడటం, రాయడం ,అలవాటు చేసుకోవాలని సూచించారు. పిల్లలకు చిన్ననాటి నుంచే తెలుగు భాషపై ఆసక్తి, అభిమానం కలిగించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. తెలుగు సాహిత్యాన్ని చదవడం, కవులు, రచయితల రచనలను పరిచయం చేసుకోవడం ద్వారా భాషపై అవగాహన మరింత పెరుగుతుందని చెప్పారు. భాషను కాపాడటం అంటే కేవలం మాట్లాడటం మాత్రమే కాదని, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్యాన్ని కూడా పరిరక్షించడమేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించి తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తే భావితరాలకు మన భాషను మరింత గొప్పగా అందించగలమని ఎర్రప్రగడ రామ్మూర్తి అన్నారు.

# జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల పనులు పకడ్బందీగా చేపట్టాలి,





**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,**

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:
ప్రభుత్వం చేపట్టిన జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల పనులు పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం కుందారం గ్రామ పంచాయతీలో జలసిరి కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న పంట కుంట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ భూగర్భ నీటిమట్టాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పంట కుంట పనులలో పాటించాల్సిన జాగ్రత్తలు, పనుల పురోగతి అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలోని వివిధ రిజిస్టర్లు, రికార్డులతో పాటు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి, ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన వ్యక్తులు సంబంధిత స్థాయి అధికారులను సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎ.పి.ఓ., పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, టి.ఎ., క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**





ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:
ప్రజా ఆరోగ్యం, సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు, లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ లక్షెట్టిపేట మండల కేంద్రం నుండి అత్యవసర వైద్య సేవల నిమిత్తం వెంటిలేటర్ సౌకర్యం కలిగిన అంబులెన్స్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సామాజిక ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన వైద్యులు, సిబ్బంది, వైద్య సేవలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం అంబులెన్స్ ఏర్పాటు కొరకు కరీంనగర్ లోని ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యం రామచందర్ రావు వాహనాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అనేక చర్యలు చేపడుతుందని, ఈ క్రమంలో జిల్లాలో చేపట్టిన చర్యలతో మంచిర్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రాజీవ్ గాంధీ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలను నిమిత్తం అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆసుపత్రి వైద్యులు, ప్రతిమ ఆసుపత్రి ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై అశ్వరావుపేట మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్త దాడి



ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట వేదాంతపురం గ్రామం శివారులోని అటవీ ప్రాంతంలో అశ్వరావుపేట, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 122,310 నగదు,2 కార్లు,16 ద్విచక్ర వాహనాలు,16 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మరికొందరు పారారైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ఎస్సై టి. యాయాతి రాజు దర్యాప్తు చేస్తున్నారు.ఎస్సై మాట్లాడుతూ పేకాట, కోడిపందాలు వంటి జూదాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు జూదం సంబంధించిన సమాచారాన్ని ఎఋశ్రీ 112 కి కాల్ చేసి సమాచారం అందించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు.



ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. జాతీయ క్రీడా దినోత్సవం లో ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళి అర్పించారు. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే వ ం న స్ ్తు త ్వ ం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా వివిధ క్రీడా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి , ఫిజికల్ డైరెక్టర్ వరలక్ష్మి , ఉపాధ్యాయులు రాంబాబు, రవి పాల్గొన్నారు.

## అర్వపల్లిలో గ్రామసభ నిర్వహించి గిరిజనుల అభిప్రాయాల మేరకే భూసేకరణ చేపట్టాలి

### •గిరిజనులకు ఇష్టం లేకుండా బలవంతంగా భూసేకరణ చేయడం అన్యాయం: సీపీఎం

**త్రినేత్ న్యూస్, ఆగస్టు 29:**
కుక్కునూరు ఆగస్టు 29: అర్వపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించి, అక్కడి గిరిజన రైతుల అభిప్రాయాలను బహిరంగంగా తెలుసుకున్న తర్వాతే భూసేకరణ ప్రక్రియ చేపట్టాలని సీపీఎం కుక్కునూరు మండల కమిటీ డిమాండ్ చేసింది. గిరిజనులకు ఇష్టం లేకుండా బలవంతంగా భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయడం అన్యాయమని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మొడియం నాగమణి అన్నారు. శనివారం కుక్కునూరు మండల కేంద్రంలోని సుందరయ్య భవనం ప్రజాసంఘాల కార్యాలయంలో సీపీఎం మండల కమిటీ సమావేశం మండల కమిటీ నాయకులు పట్ల లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అర్వపల్లి భూసేకరణ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా మొడియం నాగమణి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపు కారణంగా భూములు కోల్పోతున్న గిరిజన రైతులకు భూమికి బదులు భూమి కేటాయించిన నేపథ్యంలో,




అర్వపల్లిలో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూముల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సుమారు 40 ఏళ్లుగా గిరిజనుల అధీనంలో ఉండి, వారు వ్యవసాయం చేసుకుంటున్న భూములు ఒక్కసారిగా గిరిజనేతరుల పేర్లకు ఎలా మారాయో అధికారులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. భూముల విషయంలో పదేపదే అవినీతి ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు. గిరిజనుల సాగులో ఉన్న భూములకు సంబంధించి సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. గిరిజన రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, వారికి ఇష్టం లేకుండా భూసేకరణ చేయడం వల్ల వారి జీవనాధారం దెబ్బతింటుందని అన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు దీర్ఘకాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారి హక్కులను గుర్తించి, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అర్వపల్లిలో తక్షణమే గ్రామసభ నిర్వహించి, గిరిజన రైతుల సమక్షంలో భూముల వివరాలు, హక్కులు, భూసేకరణ ప్రతిపాదనలపై బహిరంగంగా చర్చించి, గ్రామసభ అభిప్రాయాల మేరకే తదుపరి చర్యలు చేపట్టాలని కోరారు. గిరిజనుల భూములను వారి ప్రమేయం లేకుండా ఇతరుల పేర్లకు మార్చి, అనంతరం భూసేకరణ ద్వారా వారికి పరిహారం అందించే పరిస్థితి ఏర్పడితే అసలైన సాగుదారులైన గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి గిరిజన రైతుల సమస్యను పరిష్కరించాలని, లేకుంటే గిరిజన రైతుల హక్కుల కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రావు, మండల కమిటీ సభ్యులు పట్ల సీతమ్మ, మేడిపల్లి బాబు, సీనియర్ నాయకులు షేక్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం

**త్రినేత్ న్యూస్, ఆగస్టు 29:**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్య వైభవానికి ప్రతీక అని అన్నారు. విద్యార్థినులు తెలుగు భాష పట్ల అభిమానం పెంపొందించుకొని, నిత్య జీవితంలో తెలుగును విస్తృతంగా ఉపయోగించాలని సూచించారు. తెలుగు అధ్యాపకురాలు కొదమ దారమణి మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి పంతులు వ్యావహారిక భాషోద్యమాన్ని ముందుకు తీసుకువచ్చి, తెలుగు భాషను సామాన్య ప్రజలకు చేరువ చేశారని



తెలిపారు. ప్రజలు మాట్లాడే సహజమైన భాషకు ప్రాధాన్యత కల్పిస్తూ తెలుగు భాష అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలుగు భాషను ప్రేమించడం, గౌరవించడం, పరిరక్షించడం, భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అనంతరం ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థినులు విద్యతో పాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎల్. రమణమ్మ మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం ప్రాముఖ్యతను, భారత హాకీ రంగంలో మేజర్ ధ్యాన్ చంద్ అందించిన విశేష సేవలను వివరించారు. క్రీడలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ డి.సి.హెచ్. రాజుబాబు, డాక్టర్ జి. మేరీ పుష్ప, డాక్టర్ డి. శ్రీనివాసరావు, బి. శేఖర్, ఎస్. వెంకటరమణ తదితర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమలలో భక్తుల రద్దీ - గోవింద నామస్మరణతో మార్మోగిన చినవెంకన్న క్షేత్రం

**త్రినేత్ న్యూస్, ఆగస్టు 29:**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే క్షేత్ర పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. భక్తుల భారీ రద్దీ కారణంగా తూర్పు రాజగోపురం, అనివేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్సులు పూర్తిగా నిండిపోయాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ప్రసాదం కౌంటర్లు, కల్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ కేంద్రాల వద్ద కూడా రద్దీ విపరీతంగా పెరిగింది. యాత్రికుల సౌకర్యార్థం ఆలయ యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్ల



క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు దద్దోజనం, చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేస్తున్న ఆలయ సిబ్బంది.

ద్వారా దర్శనం కల్పించగా, స్థానికుల కోసం ప్రత్యేక లైన్లను ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు దద్దోజనం, చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేయడంతో పాటు సిబ్బంది ఎప్పటికప్పుడు తాగునీరు అందించారు. నిత్య అన్నదాన పథకంలో వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ఈవో



ఆలయం ప్రాంగణంలో దర్శనం అనంతరం బయటకు వస్తున్న భక్తులు.

వి. త్రినాథరావు అన్ని విభాగాలను స్వయంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఇంజినీరింగ్ విభాగం అధికారులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

## హైదరాబాద్‌లో కుమారుడు.. మస్టర్‌లో ఉపాధి కూలీ!

**త్రినేత్ న్యూస్, ఆగస్టు 29:**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం ఆడాకుల పంచాయతీలో ఉపాధి హామీ నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయంటూ గ్రామస్థులు కలెక్టర్‌కు





పీజీఆర్ఎస్‌లో చేసిన ఫిర్యాదుపై శనివారం ఏపీఓ అప్పలరాజు విచారణకు వచ్చారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు కూనిశెట్టి సత్తిబాబు మాట్లాడుతూ ఎంపీటీసీ అప్పన వెంకటరమణ కుటుంబంలో ముగ్గురికి మూడు జాబ్‌కార్డులు ఉన్నాయని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఉంటున్న ఎంపీటీసీ కుమారుడు ఉపాధి పనులకు హాజరైనట్లు మస్టర్లలో నమోదు చేశారని తెలిపారు. ఈ విషయాన్ని గతంలో ఏపీఓ ఎదుట ఎంపీటీసీ అంగీకరించారని పేర్కొన్నారు. వీఆర్జీ రామ్‌జీ సిబ్బంది సహకారంతోనే అక్రమాలు జరుగుతున్నాయన్న అనుమానం ఉందన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీఓ అప్పలరాజు మాట్లాడుతూ.. ఫిర్యాదులోని అంశాలపై విచారణ చేపడుతున్నామని తెలిపారు. ఈనెల 24న పూర్తిస్థాయి విచారణ నిర్వహిస్తామని చెప్పారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కేడీ పేట పీహెచ్‌సీలో పిల్లల వ్యాక్సిన్ అందుబాటులోకి తేవాలి

### ఏపీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌కు బీజేపీ నాయకుల వినతి

**త్రినేత్ న్యూస్, ఆగస్టు 29:**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని గిరిజన ప్రాంత ప్రజలకు పిల్లల వ్యాక్సిన్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌కు బీజేపీ నాయకులు వినతి చేశారు.



కొయ్యూరు మండలంలోని కొండగోకిరి, రత్నంపేట, కినపర్తి, రావణపల్లి, నల్లగొండ, అంతడా, బంగారంపేట, బట్టపనుకులు, నడింపాలెం, వెలగలపాలెం, శరభన్నపాలెం తదితర పంచాయతీల ప్రజలకు ప్రస్తుతం కొయ్యూరు కేంద్రంగా పిల్లల వ్యాక్సిన్లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. దీంతో మారుమూల గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గతంలో కేడీ పేట పీహెచ్‌సీలోనే వ్యాక్సిన్ అందుబాటులో ఉండేదని, జిల్లాల పునర్విభజన అనంతరం వ్యాక్సిన్ పంపిణీ కేంద్రాన్ని కొయ్యూరుకు మార్చడంతో దూరప్రాంతాల ప్రజలకు సమయానికి వ్యాక్సిన్ వేయించుకోవడం కష్టంగా మారిందన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల తల్లిదండ్రులు రవాణా సౌకర్యాల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గతంలో మాదిరిగానే కేడీ పేట పీహెచ్‌సీలో పిల్లల వ్యాక్సిన్లు అందుబాటులోకి తీసుకురావాలని ఏపీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌ను హృదయపూర్వకంగా కోరారు. దీనివల్ల కొండ ప్రాంతాల్లోని గిరిజన కుటుంబాలకు సకాలంలో వ్యాక్సినేషన్ సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కొయ్యూరు మండల అధ్యక్షులు సంపరి శివకుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు, దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డీవీడీ ప్రసాద్, గుర్రం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డప్పు కళాకారుడికి ఆర్థిక సాయం

**త్రినేత్ న్యూస్, ఆగస్టు 29:**
అశ్వరావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దొంతికుంట గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు ఏం మల్లేష్ కి రూ. 5000 ఆర్థిక సాయం అందజేశారు. లివర్ మరియు కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మల్లేష్ వైద్య ఖర్చు నిమిత్తం ఆర్థిక సాయం కోరుతూ అశ్వరావుపేట లైన్స్ క్లబ్ ఆశ్రయించారు. ఆయన పరిస్థితిని తెలుసుకున్న క్లబ్ సభ్యులు స్పందించి వైద్య సహాయం నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు, కార్యదర్శి బలమూరి సూర్యరావు. పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు ఈ.కార్యక్రమానికి సహకారాలు అందించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ




తన అవసరమైన సమయంలో లయన్స్ క్లబ్ అందించిన సహాయం ఎంతో ఉపయోగ కరమని కృతజ్ఞతలు తెలిపాడు.

## ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి.

### •సీపీఐ కుక్కునూరు కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య

**త్రినేత్ న్యూస్, ఆగస్టు 29:**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగే " బద్లావ్ జరూరీ హై - మార్పు కావాలి" మహర్యాలీని జయప్రదం చేయాలని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయిన మాట్లాడారు. దేశ ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ధరల పెరుగుదలను అరికట్టాలని, సార్వత్రిక విద్య, వైద్య విధానాన్ని అందరికీ అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు పండించిన పంటలకు




చట్టబద్ధమైన కనీస మద్దతు ధర , నిరుద్యోగులకు మెండుగా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కాగా పోలవరం ప్రాజెక్టు ముంపులో మిగిలి ఉన్న భూములను కుక్కునూరు మండలాన్ని యూనిట్ గా తీసుకొని పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇచ్చిన తరహాలోనే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కూడా పరిహారం చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వరకా. శ్యామల,జిల్లా సమితి సభ్యులు అయితా. సురేష్ బాబు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీల్లో అన్ని వర్గాలకూ ప్రాధాన్యం: జక్కంపూడి రాజా






**త్రినేత్ న్యూస్, ఆగస్టు 29:**
గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల నియామకాల్లో అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఇస్తూ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలిపారు. శనివారం స్థానిక మండలంలోని ఇనుగంటివారిపేట, ముగ్గళ్ళ, వెదుళ్ళపల్లి, రాజంపేట గ్రామాల్లో నిర్వహించిన కమిటీల నియామక సమీక్ష సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, చలమళ్ళ సుజిరాజు, వైస్ ఎంపీపీ సత్యం మదనమోహన్ బాబు, మాజీ సర్పంచ్ సత్యం రాంపండు, కవల కృష్ణమూర్తి, పెదపాటి రమేష్ బాబు, పెందుర్తి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రజా పాలన









### •ఐదు గ్రామాల్లో 'పల్లె పల్లెకు పొన్నం అన్న' కార్యక్రమం

**త్రినేత్ న్యూస్, ఆగస్టు 29:**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, అధికారుల సమక్షంలో వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా 'పల్లె పల్లెకు పొన్నం అన్న--పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎల్కతుర్తి మండలంలోని సూరారం, దండేపల్లి, వీరనారాయణపురం, వల్లభాపూర్, ఇంద్రనగర్ గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, యువత తమ సమస్యలను మంత్రికి, అ ది, కా ం ు ల క ు విన్నవించారు. పంచాయతీ భవనాలు, అంతర్గత సీసీ రోడ్లు, ప్రధాన రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, విద్య, వైద్యం, సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వినతులను స్వీకరించిన మంత్రి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పాలనను ప్రజల వద్దకే తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మొగల్తూరులో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం దొరికేనా..?

**•సీఎం పర్యటన నేపథ్యంలో ప్రజల్లో చిగురిస్తున్న ఆశలు**

**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 1న మొగల్తూరులో పర్యటించనున్న నేపథ్యంలో స్థానిక ప్రజల్లో ఎన్నో ఆశలు చిగురిస్తున్నాయి. ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని దీర్ఘకాలిక సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి, వాటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.

ముఖ్యంగా త్రాగునీటి సమస్య, రహదారుల దుస్థితి, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం, సాగునీటి సమస్యలు వంటి అంశాలపై ప్రజలు ప్రభుత్వ చర్యల కోసం ఎదురుచూస్తున్నారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచిపోవడం, పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతినడం వంటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

### 8 ఏళ్ల నిరీక్షణకు మోక్షం కలిగేనా..? మొగల్తూరు--వెంప రోడ్డు నిర్మాణం కోసం ఎదురుచూపులు

మొగల్తూరు--వెంప ప్రధాన ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం కోసం ప్రజలు ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. సుమారు ఎనిమిదేళ్లుగా రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రహదారి పలుచోట్ల అధ్వానంగా మారడంతో ప్రయాణం కష్టసాధ్యంగా మారింది. వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారి రహదారిపై బురద, గుంతలు ఏర్పడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అత్యవసర సమయాల్లో ఆసుపత్రులు, విద్యా సంస్థలు, మార్కెట్లకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొగల్తూరు పర్యటన నేపథ్యంలో ఈ రహదారి సమస్యపై ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లి మొగల్తూరు--వెంప రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని అని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

### పవన్ కళ్యాణ్ దత్తత గ్రామం మొగల్తూరులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం



జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దత్తత తీసుకున్న మొగల్తూరు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి చేరుతోంది.

దీంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు నిలిచిపోవడంతో దోమలు, దుర్వాసనతో స్థానికులు అవస్థలు పడుతున్నారని చెబుతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని ప్రజలు వాపోతున్నారు.

మొగల్తూరు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేసి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలోనైనా గ్రామంలోని డ్రైనేజీ సమస్యపై అధికారులు దృష్టి సారించి పరిష్కార చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### శంకుస్థాపన చేసి వదిలేసిన మోడీ వంతెన

గత టీడీపీ ప్రభుత్వంలో మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేసిన మోడీ-మొగల్తూరు వంతెన నిర్మాణం ముందుకు సాగలేదు ప్రాంతంలో కీలకమైన వంతెన నిర్మాణం పూర్తయితే పేరుపాలెం బీచ్‌కు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ప్రస్తుతం పర్యాటకులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులు తొలగడంతో పాటు, పేరుపాలెం బీచ్‌కు పర్యాటకుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది.

వంతెన నిర్మాణంతో మొగల్తూరు--పేరుపాలెం ప్రాంతాల మధ్య ప్రయాణ దూరం తగ్గి, పర్యాటక అభివృద్ధికి, స్థానిక వ్యాపారాలకు, ఉపాధి అవకాశాలకు ఊతం లభిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వంతెన నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి పనులను



వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### ముందుకు సాగని శేరేపాలెం వంతెన నిర్మాణ పనులు

మొగల్తూరు మండలం శేరేపాలెం, భీమవరం మండలం తొందురు గ్రామాలను కలుపుతూ నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు ఆదిలోనే ఆగిపోవడం స్థానిక రైతులను ఆందోళనకు గురిచేస్తుంది. పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెన నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నప్పటికీ పనులు నిలిచిపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నరు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలోనైనా అధికారులు శేరేపాలెం వంతెన నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### పుంత రోడ్లను అభివృద్ధి చేయాలి

మొగల్తూరు మండలంలోని పుంత రోడ్లు అధ్వానంగా మారడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో రోడ్లపై బురద పేరుకుపోవడంతో రాకపోకలు మరింత కష్టతరంగా మారుతున్నాయి. వ్యవసాయ పనుల కోసం పొలాలకు వెళ్లే రైతులు, పంటలను తరలించే సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో రహదారులు గుంతలమయంగా మారడంతో ప్రమాదాల ముప్పు కూడా పొంచి ఉంది. సంబంధిత అధికారులు పుంత రోడ్లను పరిశీలించి, అవసరమైన చోట్ల మట్టి, గ్రావెల్ వేసి రోడ్లను అభివృద్ధి చేయడంతో పాటు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలు, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పుంత రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పాతనగరం మెట్రో రైల్ విస్తరణ పనులు మరింత వేగవంతం

**•ఓల్డ్ సిటీ మెట్రో కారిడార్ లో క్షేత్ర పరిశీలన చేసిన**
**•హెచ్ఎంఆర్ఎల్ అదనపు ఎండీ అజిత్ రెడ్డి**

హైదరాబాద్ పాతనగరం మెట్రో రైల్ విస్తరణకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖలు తమ పనులను వేగవంతం చేయాలని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్, హైదరాబాద్ ఎయిర్పోర్ట్ మెట్రో లిమిటెడ్ అదనపు మేనేజింగ్ డైరెక్టర్ బి. అజిత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ రోజు (శనివారం) ఆయన ఓల్డ్ సిటీ లోని మెట్రో రైల్ కారిడార్ రోడ్ విస్తరణ పనుల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. దారుష్షిఫా నుండి చాంద్రాయణ గుట్ట వరకు 7.5 కిలోమీటర్ల పరిధిలో జరుగుతున్న రోడ్ విస్తరణ పనులను మెట్రో రైల్ చీఫ్ ఇంజినీర్ శ్రీ ఎస్.భాస్కర్ రెడ్డి తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ మార్గంలో ప్రభావిత ఆస్తులు మొత్తం 888 కి గాను, ఇప్పటికే స్వాధీనం చేసుకున్న 833 ఆస్తులను వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన 55 ఆస్తులలో ఉన్న వారసత్వ కట్టడాలు, పురాతన భవనాలు



వెంబడి మెట్రో రైల్ మార్గం విస్తరణకు చేపడుతున్న చర్యలను కూడా ఈ సందర్భంగా అధికారులతో చర్చించారు. ఈ కారిడార్ లో ఉన్న విద్యుత్ తీగలు, స్తంభాలు, వాటర్ వర్క్స్ కి సంబంధించిన పైప్ లు, తదితర యుటిలిటీలు అడ్డంకిగా మారకుండా వాటిని సురక్షితంగా తరలించే పనుల ఇంకా వేగవంతం చేయాలనీ అదనపు ఎండీ అజిత్ రెడ్డి తెలిపారు. భూసేకరణ పూర్తి అయిన ప్రభావిత ఆస్తుల తొలగింపు త్వరిత గతిన పూర్తి చేయాలనీ అదనపు ఎండీ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పాతనగరం మెట్రో పనులను త్వరితగతిన పూర్తి చేసి స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మరింత సౌలభ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఆదేశాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. ఓల్డ్ సిటీ మెట్రో పనుల పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారని అదనపు ఎండీ అన్నారు. ఈ కారిడార్ లోని జరిగే మెట్రో పనులతో సంబంధం ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసి త్వరిత గతిన రైట్ అఫ్ వే (ఆర్ఓడబ్ల్యూ) వచ్చేలా కృషి చేయాలని అజిత్ రెడ్డి సూచించారు. అనేక సవాళ్ల మధ్య భూసేకరణకు విశేష కృషి చేసిన రెవెన్యూ అధికారులను ఆయన అభినందించారు. క్షేత్ర పర్యటనలో మెట్రో రైల్ స్పెషల్ ప్రాజెక్ట్ మేనేజర్ సి.వినోద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కే.శ్యామ్ మోహన్ రెడ్డి, డిప్యూటీ సీఈ టి.రామచంద్రన్, ప్రాజెక్ట్ మేనేజర్ కే.నరసింగ రావు, భూసేకరణ డీజీఎం శ్రీ వి.ప్రవీణ్ కుమార్, జీహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీ కే.సత్యనారాయణ, మెట్రో వాటర్ వర్క్స్ అధికారులు, హెచ్ఎంఆర్ఎల్ అధికారులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం--2026లో భాగంగా హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ ఉచిత మొక్కల పంపిణీ

**»'హైదరాబాద్ 5కే రన్' వేదిక వద్ద కార్యక్రమానికి విశేష స్పందన**

వనమహోత్సవం--2026లో భాగంగా హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ ఆధ్వర్యంలో శనివారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన 'హైదరాబాద్ 5కే రన్' వేదిక వద్ద ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 5కే రన్‌కు వచ్చిన వారికి, సందర్శకులకు వివిధ రకాల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయగా, ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో నగరంలో పచ్చదనాన్ని పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, నివాస




సముదాయాలు, అందుబాటులో ఉన్న ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకం ద్వారా వాయు నాణ్యత మెరుగుపడటంతో పాటు పట్టణ ఉష్ణోగ్రతల ప్రభావాన్ని తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని పెంపొందించడానికి, ఆరోగ్యకరమైన పట్టణ వాతావరణాన్ని నెలకొల్పడానికి దోహదపడుతుందని తెలిపారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో పచ్చదనాన్ని విస్తరించేందుకు హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ ద్వారా అర్బన్ పార్కుల అభివృద్ధి, అవెన్యూ మరియు సెంట్రల్ మీడియన్ ప్లాంటేషన్లు, ల్యాండ్‌స్కేప్ అభివృద్ధి, నర్సరీల నిర్వహణతో పాటు ప్రజలకు ఉచిత మొక్కల పంపిణీ వంటి పలు హరిత కార్యక్రమాలను చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. ఈ ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ రోహిత్ గోపిడి, ×ఖీూ గారి, అసిస్టెంట్ డైరెక్టర్ (హార్టికల్చర్) దోనేపూడి చక్రపాణి గారి పర్యవేక్షణలో, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నిఖిల్ రెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు సౌమ్య, నిఖిల్ కుమార్ మరియు అర్బన్ ఫారెస్ట్రీ సిబ్బంది నిర్వహించారు. మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం ద్వారా హరిత హైదరాబాద్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాదారుడిపై పిడి యాక్ట్ నమోదు --

**»హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు భవానీనగర్ పోలీసుల చర్యలి**

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే సబ్సిడీ పిడిఎస్ (పిడిఎస్) బియ్యాన్ని అక్రమంగా సేకరించి, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ ప్రభుత్వ నిధులకు నష్టం కలిగిస్తున్న నిందితుడిపై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రివెంటివ్ డిటెన్షన్ (పిడి) యాక్ట్ ప్రయోగించడం జరిగింది.
నిందితుడి వివరాలు: పేరు: మహమ్మద్ రఫీక్ (వయస్సు: 24 సంవత్సరాలు),వృత్తి: సిసిటివి టెక్నీషియన్,
ప్రస్తుత చిరునామా: ఇంటి నం. 18-7-427/51, నషేమన్ నగర్, తాలాబ్‌కట్ట, హైదరాబాద్,
సొంత ఊరు: ఇంటి నం. 5-33, కొంతోర్ గ్రామం, మెదక్ మండలం ఒ జిల్లా, తెలంగాణ
నేర చరిత్ర మరియు వివరాలు:
నిందితుడు మహమ్మద్ రఫీక్ తక్కువ ధరకు పిడిఎస్ బియ్యాన్ని రకరకాల మార్గాల ద్వారా సేకరించి, పెద్ద మొత్తంలో నిల్వ చేసి, ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తూ లాభాలు గడిస్తున్నాడు. ఇతని చర్యల వల్ల పౌర సరఫరాల సంస్థకు, ప్రభుత్వానికి భారీగా ఆర్థిక నష్టం వాటిల్లడమే కాకుండా, ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకత తీవ్రంగా దెబ్బతింటోంది.ఇతడు 'ప్రివెన్షన్ ఆఫ్ బ్లాక్ మార్కెటింగ్ అండ్ మెయింటెనెన్స్ ఆఫ్ సప్లైస్ ఆఫ్ ఎసెన్షియల్ కమోడిటీస్ (ాదీవీమీూజ) యాక్ట్ 1980' లోని సెక్షన్ 3(1) ఒ (2) మరియు 'తెలంగాణ పిడిఎస్

# రైతు బజార్‌ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ కల్పం





**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:**
శనివారం మధ్యాహ్నం 3 గంటలకు పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ నరసాపురం రైతు బజార్‌ను సందర్శించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైస్ స్టాల్‌ను ఆమె పరిశీలించి, అక్కడ అందుబాటులో ఉన్న బియ్యం నిల్వలు, స్టాక్, విక్రయాలు, ధరలు పట్టిక, పలు వివరాలపై ఆరా తీశారు. రైస్ స్టాల్‌లో ఉన్న స్టాక్, విక్రయాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా నాణ్యమైన బియ్యం, కూరగాయలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# రేవంత్ రెడ్డి ఒత్తిడి తో కేస్ నమోదు చేయలేదు

**బీ ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ .ఎస్ .ప్రవీణ్ కుమార్**

బాధితుడు విపరీతంగా గాయాలతో హాస్పిటల్ చేరారనీ
ఇతన్ని హాస్పిటల్ కి పంపించి మెడికల్ సర్టిఫికెట్ తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తారనీ తెలిపారు పోలీస్ స్టేషన్ కు పోయిన నాకు ఇలా జరిగింది అని గాంధీ హాస్పిటల్ కు వెళ్ళిన,ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్ళి మెడికల్ సర్టిఫికెట్ తీసుకొని రిజిస్టర్ పోస్ట్ లో పోలీసు లకు పంపిన కేసు నమోదు చేయలేదు
రేవంత్ రెడ్డి ఒత్తిడి తో కేస్ నమోదు చేయలేదన్నారు
జూబ్లీహిల్స్, బంజారా హిల్స్ లో గ్యాంగ్ ల స్వైరవిహారం అంత ఇంత లేదన్నారు
ఈ గ్యాంగ్ వార్ లో కింద స్థాయిలో పోలీసులు బలి అవుతున్నారు
ముత్తు యాదవ్ ను అకారణంగా సస్పెండ్ చేశారు.మొన్న నల్గొండ జిల్లాలో ఇదే పరిస్థితి. అని డిమాండ్ చేశారు పోలీసులు మనోవేదనకు గురి అవుతున్నారు అందుకే మొన్న ఎల్బీనగర్ లో పోలీస్ కానిస్టేబుల్ బలి అయ్యాడనీ ఆరోపించారు డీజీపీ మాత్రం ఆరు నెలల తన సర్వీస్ పై రివ్యూ పెట్టాడనీ జూబ్లీహిల్స్ లో జరిగితే మేడిపల్లి లో కేసు ఎలా అయిందన్నారు అసలు జూబ్లీహిల్స్ లో ఏమైంది.గ్యాంగ్ ల స్వైరవిహారం జరిగింది.
మేడిపల్లి లో జీరో ఎఫ్ ఐ ఆర్ అయిందన్నారు హరికృష్ణ అనే బాధితుడు పిర్యాదు చేశాడు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ నన్ను అర్జెంట్ గా రమ్మన్నారు నేను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక్క డెన్ లో ఉన్న అతన్ని కలవడానికి వెళ్ళాను అని మమ్ములను రాడ్ లతో నన్ను నా ఫ్రెండ్ కిరణ్ ను దాడి చేశారు ఎలాంటి ఎఫ్ ఐ ఆర్ లేకుండానే టాస్క్ పోర్స్ పోలీసులు కొండా సురేఖ ఓఎస్డీ నీ అరెస్ట్ చేసేందుకు వెళ్తారు కానీ కొండ సురేఖ కూతురు బెదిరిస్తే వెళ్ళిపోతారన్నారు అదే బిఆర్ ఎస్ వాళ్లను మాత్రం అన్నం తింటుంటే కూడా చూడకుండా లాక్కొని పోయారనీ పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో 97ను రద్దు చేయాలని నిరసన చేస్తే విద్యార్థుల గొంతు నులిమి అరెస్ట్ చేశారు
అయితే ఇక్కడ మాత్రం అదేం లేదు.సుమంత్ గ్యాంగ్ లో తీవ్ర గాయపడిన వ్యక్తి చెయ్యి విరిగిందనీ మండిపడ్డారు మళ్ళీ ఇద్దరు కానిస్టేబుల్ వచ్చి అతన్ని పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లారు అని బాధితుడు అంటున్నాడనీ అతనికి గాయాలు అయ్యాయి...తీవ్ర ఆందోళనలో ఉన్నాడు, సీసీ కెమెరాలలో అన్ని రికార్డ్ అయ్యాయి.బాధితుడు అంత ఇబ్బంది పడుతున్నాడు కనీసం హాస్పిటల్ కు పంపకుండా అక్కడే ఉంచుకున్నారు పోలీసులు అని తెలిపారు ఇంత జరిగిన ఎందుకు ఎఫ్ ఐ ఆర్ చేయలేదు . రేవంత్ రెడ్డి చేయకుండా అడ్డుకున్నాడా. అని కిరణ్ కు ముఖ్యమంత్రి కి ఏమైనా సంబంధం ఉన్నదా.. హరికృష్ణ పై మళ్ళీ మాదాపూర్ పోలీసు స్టేషన్ లో సుమంత్ గ్యాంగ్ పిర్యాదు చేశారన్నారు
డబ్బులు వసూలు చేసి నాకు మంత్రులు తెలుసు అధికారులు తెలుసు నీకు పని చేపిస్తాను అని చెప్పాడు.ఇవన్నీ జరిగిన తరువాత హరికృష్ణ ఫోన్ ఎత్తడం లేదు అందుకే పిర్యాదు చేశాం అన్నారు మాదాపూర్ లో కూడా ఎఫ్ ఐ ఆర్ కాలేదు అంటే ముఖ్యంత్రి ఒకే అంటేనే కేసు నమోదు లేకుంటే లేదనీ స్పష్టం చేశారు అయితే మధ్యలో కొండా సుష్మిత ముఖ్యమంత్రి పై మాట్లాడింది అప్పుడు మేడిపల్లి లో కేసు నమోదు చేయాలని ఆదేశాలు రాగానే ఆగమేఘాల మీద కేసు నమోదు అయిందన్నారు ముత్తు యాదవ్ చేసిన పాపం ఏంటి...ఆయన రాజేంద్ర నగర్ లో మంచి ఆఫీసర్.
అమెరికా నుండి వచ్చిన ముఖ్యమంత్రి డీసీపీ , ఎసిపి లను పిలిచి అరెస్ట్ ఎందుకు చేయలేదు అనగానే ముత్తు యాదవ్ పై చర్యలు తీసున్నారన్నారు
ఎసిపి వెంకట్ రెడ్డి పై ఎందుకు చర్యలు తీసుకోలేదు
డీసీపీ పై కూడా ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు
హరిక్రిష్ణ అనే అతన్ని కొట్టుకుంటూ వీడియో కాల్ చేసి ఎవరికో చూపించారు అంట ఎంత ఘోరం హత్యాయత్నం చేస్తూ వీడియో కాల్ చూపించారు అంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎలా ఉందో అర్థం చేసుకోవాలనీ ముఖ్యమంత్రి ఇంటికి జూబ్లీహిల్స్ లో ఇంత పెద్ద దారుణం జరిగితే ఎందుకు కేసు కాలేదు
దీనిపై సిట్ వేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్నారు
ముఖ్యమంత్రికి మంచిగా ఉంటే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ లో డ్యూటీ లేదంటే చార్మినార్,కలపతర్,బొల్లారం, బహదూర్ పూర్,లో డ్యూటీ వేస్తున్నారనీ
ముత్తు యాదవ్ ఏం పాపం చేశాడు ఆయను ఎందుకు బలి చేశారు
డీజీపీ కింద స్తాయి పోలీసులను కాపాడుకోకపోతే ఎవరు కాపాడుతలేరన్నారు
తెలంగాణ భవన్ లో ఉన్న మాకు మా సమస్యలపై మాట్లాడండి అని చెప్తున్నారని
మహిళ కానిస్టేబుల్ లకు టాయిలెట్ లు కట్టలేరా.
ముఖ్యమంత్రి సభలకు వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు మరి మహిళ కానిస్టేబుల్, ఎస్సై లకు మాత్రం బాత్రూం లు కట్టడం లేదనీ అన్నారు
ఫోర్ బ్రదర్ అనే ఫ్యూచర్ సిటీ కి మాత్రం పోలీస్ లను పంపుతున్నారనీ
2012 బ్యాచ్ ఎస్సై లకు ప్రమోషన్ లు ఇవ్వండి అని అధికారుల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నారు.
మేము జూనియర్ ల కింద పని చేయాల్సి వస్తుంది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వారి బాధలు పట్టించుకోండి డీజీపీ
మేము గట్టిగా అడిగితే మా బిఆర్ఎస్ నాయకుల గన్ మెన్ లను తీసివేస్తున్నారనీ ఆరోపించారు మరి జానా రెడ్డి కి ఎందుకు ఇచ్చారు ఆయన ఏం హోదా లో ఉన్నారు.ఎందుకు ఇస్తున్నారు ఆయన బుల్లెట్ ప్రూఫ్ కారు కూడా ఇచ్చారనీ
అదే మా జోగు రామన్న కు ఎందుకు ఇవ్వడం లేదు.జూబ్లీహిల్స్ లో అటెంప్ట్ మర్డర్ కేసు ఉన్నది మరి సుమంత్ ఎక్కడ ఉన్నాడన్నారు దాన్ని రాజకీయాల కోసం వాడుకుంటున్నాడనీ
కిరణ్ అనే వాడు రేవంత్ రెడ్డి దోస్తు ఎప్పుడూ రేవంత్ తో పాటు పట్టుబడ్డాడు.
కిరణ్ అనే ఆయన ట్రూ కాలర్ ఐడి లో పీఏ టు రేవంత్ రెడ్డి అని రాసుకున్నాడు
పెద్ద పెద్ద అధికారుల అవినీతి మాత్రం ఏసీబీ కనిపించదనీ మండిపడ్డారు
వీళ్ళ దగ్గరకు ఏసీబీ మాత్రం పోదనీ కింది స్థాయి అధికారులకు మాత్రం ఏసీబీ పోతుంది.
రాజకీయ చదరంగంలో పోలీస్ అధికారులను బలిచేస్తున్నారు.దిన్ని మేము తీవ్రంగా

# వెండికి ఎంత చెల్లిస్తున్నారో చూసుకోండి





- స్వచ్ఛత ఆధారంగా చెల్లింపులకు హెచ్‌యూఐడీ హాల్‌మార్కింగ్‌తో వీలు
- ఏడాదిలో 77 లక్షల ఆభరణాలకు మార్కింగ్
- ఇందులో దక్షిణాది రాష్ట్రాల వాటా 62%
- 25,000 మంది వ్యాపారులు.. 341 అస్సేయింగ్ కేంద్రాల నమోదు

సెప్టెంబర్ 1 నుంచి వెండికి హాల్‌మార్కింగ్ తప్పనిసరి: స్వచ్ఛత ఆధారంగా చెల్లింపులకు హెచ్‌యూఐడీ హాల్‌మార్కింగ్‌తో వీలు కలుగుతుంది.
ఏడాదిలో 77 లక్షల ఆభరణాలకు మార్కింగ్: అందులో దక్షిణాది రాష్ట్రాల వాటా 62%గా ఉంది.
నమోదైన వ్యాపారులు: 25,000 మంది వ్యాపారులు, 341 అస్సేయింగ్ కేంద్రాలు నమోదయ్యాయి.
హెచ్‌యూఐడీ (నఖXణ) అంటే ఏమిటి?
6 అంకెలు - అక్షరాలతో కూడిన హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్.

### హెచ్‌యూఐడీ అంటే?

6 అంకెలు - అక్షరాలతో కూడిన హాల్‌మార్క్ యునిక్ ఐడెంటిఫికేషన్




### ఇన్ని రకాల గ్రేడ్లలలో

హాల్‌మార్కింగ్ చేసిన వెండి వస్తువుల్లో 999, 990, 970, 958, 925, 835, 800 గ్రేడ్‌ల వరకు స్వచ్ఛత ఉంటుంది. కిలో వెండి ధర అంటే 999 స్వచ్ఛత కలిగిన దానికి అని అర్థం.

| గ్రేడ్ | స్వచ్ఛత (%) | ఉదాహరణకు (కిలో ధర రూ.2,50,000 అయితే) |
|---|---|---|
| 999 | 99.9% | 2,50,000 |
| 990 | 99.0% | 2,47,500 |
| 970 | 97.0% | 2,42,500 |
| 958 | 95.8% | 2,39,500 |
| 925 | 92.5% | 2,31,250 |
| 835 | 83.5% | 2,08,750 |
| 800 | 80.0% | 2,00,000 |

925 గ్రేడ్ కలిగిన వెండి ధర **రూ.2,31,250**
గ్రాము ధర **రూ.232 మాత్రమే**

రూ.250 బదులు రూ.232 మాత్రమే అవుతుంది. ఈ లెక్కనే చెల్లించాలి.

### ఏడాదిలో 77 లక్షల ఆభరణాలకు మార్కింగ్

వెండి ఆభరణాలు, ఉత్పత్తులలో లోహ స్వచ్ఛత ఎంత ఉందనే విషయాన్ని ధృవీకరించే హాల్‌మార్కింగ్‌లో 6 అంకెలు - అక్షరాలతో కూడిన హెచ్‌యూఐడీ తప్పనిసరి అయ్యింది. గత ఏడాది కాలంలో 77 లక్షల వెండి వస్తువులకు ఈ ధృవీకరణ ఇచ్చినట్లు ముద్రించినట్లు భారతీయ ప్రమాణాల మండలి (బీఐఎస్) తెలిపింది. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ముందున్నట్లు వెల్లడించింది. 2024-25లో 32 లక్షల వెండి ఉత్పత్తులకు హాల్‌మార్క్ వేసినా, వాటికి హెచ్‌యూఐడీ లేదు.

**77** లక్షల వెండి వస్తువులకు మార్కింగ్

### ప్రాంతాల వారీగా వాటా




హాల్‌మార్కింగ్ కోసం దేశంలో **25,000** మందికి పైగా వెండి ఆభరణాల వ్యాపారులు బీఐఎస్ వద్ద నమోదయ్యారు.

ప్రస్తుతం దేశంలోని **102** జిల్లాల్లో **341** వెండి అస్సేయింగ్-హాల్‌మార్కింగ్ (ఏహెచ్‌సీ) కేంద్రాలు హెచ్‌యూఐడీ ముద్రిస్తున్నాయి.

బీఐఎస్ నిర్వహించిన సర్వేలో 10-25 గ్రాములు, 25-50 గ్రాముల వెండి ఆభరణాలు, వస్తువులకు 74% వాటా ఉంటుంది.

వెండితో చేసిన కాలిపట్టీలు, గొలుసులు, చెవి రింగులు, ఉంగరాలు, బ్రేస్‌లెట్లకు అధిక గిరాకీ ఉంటుంది. 925-800 గ్రేడ్ స్వచ్ఛత కలిగిన ఆభరణాలను అధికంగా విక్రయిస్తున్నారు.

ప్రస్తుతం వివాహాలు/శుభకార్యాలు జరుగుతున్నందున.. పూజల కోసం వెండి ప్రతిమలు, ఆభరణాలు కొనడం పెరిగింది. వెండి ధర కిలో రూ.2.50 లక్షల సమీపంలో కదలాడుతున్న క్రమంలో ఆభరణాలు కొనేవారు, వాటిల్లోని లోహ స్వచ్ఛత విషయంలో అప్రమత్తంగా లేకపోతే నష్టపోవచ్చు. సాధారణంగా విక్రయశాలల్లో వెండి వస్తువులు అమ్మేప్పుడు, ఆరోజు కిలో వెండి ధర ప్రకారం, గ్రాము ఇంత అని చెబుతారు. అంతేకానీ అందులో వెండి శాతం (స్వచ్ఛత) ఎంత ఉందో చెప్పరు. వస్తువు బరువు ప్రకారం ధర లెక్కించి, దానిపై 3% జీఎస్‌టీ, తయారీ వ్యయాలు కలుపుతారు. ఇక్కడే కొనుగోలుదార్లు జాగ్రత్తగా ఉండాలి. 2025 సెప్టెంబరు 1 నుంచి బంగారం తరహాలోనే వెండికీ హాల్‌మార్కింగ్ తప్పనిసరి అయిన నేపథ్యంలో, ప్రతి ఆభరణంపై 6 అంకెలు – అక్షరాలతో కూడిన హెచ్‌యూఐడీ (హాల్‌మార్క్ యునీక్ ఐడెంటిఫికేషన్) కూడా ఉండాలి. ఇందులోనే ఆ ఆభరణంలో ఉన్న వెండి స్వచ్ఛత తెలుస్తుంది.




**ఇన్ని రకాల గ్రేడ్‌లలో**

హాల్‌మార్కింగ్ చేసిన వెండి వస్తువుల్లో 999, 990, 970, 958, 925, 835, 800 గ్రేడ్‌ల వరకు స్వచ్ఛత ఉంటుంది. కిలో వెండి ధర అంటే 999 స్వచ్ఛత కలిగిన దానికి అని అర్థం. విపణిలో ఎక్కువగా విక్రయించే వెండి వస్తువులు 925 (92.5%), 835 (83.5%), 800 (80.0%) స్వచ్ఛత కలిగి ఉంటాయి. ఉదాహరణకు కిలో వెండి ధర రూ.2,50,000 అనుకుంటే 925 గ్రేడ్ కలిగిన వెండి ధర రూ.2,31,250 అవుతుంది. గ్రాము ధర రూ.250 బదులు రూ.232 మాత్రమే అవుతుంది. ఈ లెక్కనే చెల్లించాలి.

**ఏడాదిలో 77 లక్షల ఆభరణాలకు**

వెండి ఆభరణాలు, ఉత్పత్తుల్లో లోహ స్వచ్ఛత ఎంత ఉందనే విషయాన్ని ధ్రువీకరించే హాల్‌మార్కింగ్‌లో 6 అంకెలు – అక్షరాలతో కూడిన హెచ్‌యూఐడీ (హాల్‌మార్క్ యునీక్ ఐడెంటిఫికేషన్) తప్పనిసరి అయ్యింది. గత ఏడాది కాలంలో 77 లక్షల వెండి వస్తువులకు ఈ ధ్రువీకరణ ఇచ్చినట్లు ముద్రించినట్లు భారతీయ ప్రమాణాల మండలి (బీఐఎస్) తెలిపింది. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలే ముందున్నట్లు వెల్లడించింది. 2024–25లో 32 లక్షల వెండి ఉత్పత్తులకు హాల్‌మార్క్ వేసినా, వాటికి హెచ్‌యూఐడీ లేదు.

ఇప్పటివరకు హాల్‌మార్కింగ్ చేసిన వెండి ఆభరణాల్లో దక్షిణాది రాష్ట్రాల వాటా 62% అయితే, పశ్చిమ ప్రాంతం 18%, మధ్యప్రాంతం 10%, ఉత్తరాది ప్రాంతం 10% వాటా కలిగి ఉన్నాయి.

హాల్‌మార్కింగ్ కోసం దేశంలో 25,000 మందికి పైగా వెండి ఆభరణాల వ్యాపారులు బీఐఎస్ వద్ద నమోదయ్యారు. ప్రస్తుతం దేశంలోని 102 జిల్లాల్లో 341 వెండి అస్సేయింగ్–హాల్‌మార్కింగ్ (ఏహెచ్‌సీ) కేంద్రాలు హెచ్‌యూఐడీ ముద్రిస్తున్నాయి.

బీఐఎస్ నిర్వహించిన సర్వేలో 10–25 గ్రాములు, 25–50 గ్రాముల వెండి ఆభరణాలు, వస్తువులకు 74% వాటా ఉంటోంది.

వెండితో చేసిన కాలిపట్టీలు, గొలుసులు, చెవి రింగులు, ఉంగరాలు, బ్రేస్‌లెట్లకు అధిక గిరాకీ ఉంటోంది. 925–800 గ్రేడ్ స్వచ్ఛత కలిగిన ఆభరణాలను అధికంగా విక్రయిస్తున్నారు.

---

# నేపాల్ యూటర్న్.. విదేశీ సహాయక బృందాలకు ఓకే

- స్వేచ్ఛంద సహాయక బృందాలను అనుమతించేందుకు అంగీకారం
- సొరంగాల రక్షణ, డీఎన్ఏ టెస్టింగ్, ఫోరెన్సిక్‌పై దృష్టి
- నిర్దిష్ట విభాగాల్లో.. పరిమిత సంఖ్యలోనే అనుమతి
- భారత్ సహా పలు దేశాల ఒత్తిడితో యూటర్న్


నేపాల్‌లో వరద ప్రభావిత ప్రాంతంలో సహాయక చర్యలు

జలప్రళయ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు సహకరిస్తామంటూ పలు దేశాలు ముందుకురాగా.. నేపాల్ ఆ అభ్యర్థనలను తొలుత తిరస్కరించింది. ఇప్పుడు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. విదేశీ సహాయక బృందాలను దేశంలోకి అనుమతించేందుకు అంగీకరించింది.

తమ బృందాలు సహాయక చర్యలు నిర్వహించగలవని, విదేశీ బృందాలను అనుమతించబోమని ఇటీవల నేపాల్ వెల్లడించింది. అయితే గల్లంతయిన వారిలో పలు దేశాల ప్రజలు ఉన్నారు. దాంతో సహాయక చర్యల్లో భాగం అవుతామని ఆయా దేశాల నుంచి వచ్చిన దౌత్యపరమైన ఒత్తిడి కారణంగా చివరకు నేపాల్ ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చింది. సొరంగాల్లో రక్షణ చర్యలు చేపట్టగల సిబ్బంది, డీఎన్ఏ టెస్టింగ్, ఫోరెన్సిక్ పరీక్షలు చేయగల అంతర్జాతీయ బృందాలనే అనుమతించాలని భావిస్తోంది. నిర్దిష్ట విభాగాల్లో.. పరిమిత సంఖ్యలోనే లెస్క్యూటీమ్‌ష్లకు అనుమతి తెలపనున్నట్లు ప్రభుత్వ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు.

▶ నేపాల్ వరదలు.. ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సీఈఓ గోపిశెట్టి మిస్సింగ్

### భారత్ నుంచి అత్యవసర సాయం..

పొరుగుదేశం నేపాల్‌కు భారత్ నుంచి అత్యవసర సహాయం అందుతోంది. తాజాగా 10 టన్నుల సామగ్రితో మూడో విమానం ఆ దేశంలో ల్యాండ్ అయింది. అలాగే 11 మంది బృందం కూడా వెళ్తుంది. వారిలో వైద్యులు, సొరంగాల వద్ద సహాయక చర్యలు నిర్వహించగల సిబ్బంది, ఇతరులు ఉన్నారు.

ఇక నేపాల్ వరదల్లో చిక్కుకున్న 84 మంది భారతీయుల్ని కాపాడారు. వారిలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన 21 మంది భారత్‌కు చేరుకున్నారు. 320 మంది ఆచూకీ ఇప్పటికీ లభించలేదని భారత ప్రభుత్వం వెల్లడించింది.

ఇక ఈ విపత్తులో మృతుల సంఖ్య 616కి చేరింది. 2400 మందికిపైగా గల్లంతయ్యారని నేపాల్ పోలీసులు వెల్లడించారు.

---

హాల్‌మార్కింగ్‌కు నమోదైన వెండి వ్యాపారులు **25,000+**

అస్సేయింగ్-హాల్‌మార్కింగ్ కేంద్రాలు **341** (102 జిల్లాల్లో)

ఏడాదిలో హాల్‌మార్క్ చేసిన వెండి ఆభరణాలు **77 లక్షలు**

రాష్ట్రాల వారిగా వాటా




---

# ఏథర్ నుంచి మరో ఎలక్ట్రిక్ స్కూటర్.. రూ.లక్షకే 'కోణార్క్'



ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ మరో స్కూటర్‌ను విపణిలోకి విడుదల చేసింది. 'కోణార్క్' (ూ్ప్రవతీ ఖశీఖుతీఎ) పేరుతో తీసుకొచ్చిన ఈ స్కూటర్ ూ, ్గ అనే రెండు వేరియంట్స్‌లో లభించనుంది. రూ.లక్ష ప్రారంభ ధరతో వీటిని అందుబాటులోకి తెచ్చింది. ఎస్ వేరియంట్‌లో మొత్తం నాలుగు మోడల్స్‌ను తీసుకొచ్చింది.

**బ్యాటరీ సామర్థ్యం, రేంజ్ ఇలా..**

2.1ఎౌప్త్ర బ్యాటరీ సామర్థ్యం కలిగిన ూ100 వేరియంట్ సింగిల్ ఛార్జ్‌తో 100 కి.మీ. (×ణజ) వరకూ ప్రయాణించవచ్చని కంపెనీ చెబుతోంది. అలాగే 2.7ఎౌప్త్ర, 3.5ఎౌప్త్ర బ్యాటరీ సామర్థ్యంతో పనిచేసే వేరియంట్స్ వరుసగా 125 కి.మీ. (×ణజ), 161 కి.మీ. (×ణజ) రేంజ్‌ను ఇవ్వనున్నాయి. వీటి టాప్ స్పీడ్ 70ఎఎజూప్త్ర. కోణార్క్ 450ఔ ఆన్‌బోర్డ్ ఛార్జర్‌తో రానుంది. దీనిని 900ఔ ఆఫ్ బోర్డ్ ఛార్జర్‌కు అనుసంధానించడం ద్వారా మొత్తం 1.35ఎౌ ఛార్జింగ్ సామర్థ్యాన్ని పొందవచ్చు. ఇంటి వద్ద 0–80శాతం ఛార్జ్ చేయడానికి ూ100 వేరియంట్‌కు 4 గంటల సమయం, ూ125కు 4గంటలా 30 నిమిషాలు, ూ161కు 5గంటలా 40 నిమిషాల సమయ పడుతుందని కంపెనీ చెబుతోంది. అదే కంబైన్డ్ ఛార్జ్ సాయంతో ఈ సమయం సగానికి తగ్గుతుందట. కేవలం 10 నిమిషాలు ఛార్జ్ చేయడం ద్వారా 13కి.మీ. వరకూ ప్రయాణించవచ్చని ఏథర్ వెల్లడించింది. ూ వేరియంట్‌లో 200 కి.మీ రేంజ్ ఇచ్చే మరో స్కూటర్‌ను కూడా తీసుకురానున్నట్లు ఏథర్ తెలిపింది.

**సమయం, పని భారం తగ్గించేలా..**

ఇటు వినియోగదారులు, అటు ఏథర్ సర్వీస్ సెంటర్‌లలోని టెక్నీషియన్స్ సమయం ఆదాయ చేయడం కోసం కోణార్క్ డిజైన్‌లో కీలక మార్పులు చేసినట్లు ఏథర్ చెబుతోంది. క్షేత్రస్థాయిలో ఏథర్ వాహనాల 26 లక్షల కి.మీ. డేటాను విశ్లేషించి, సరికొత్త ఛాసిస్, పవర్‌ట్రైన్, ఎలక్ట్రానిక్స్ ఆర్కిటెక్చర్‌తో వీటిని తీర్చిదిద్దినట్లు చెబుతోంది. వివిధ విడి భాగాల వినియోగాన్ని గణనీయంగా తగ్గించడం ద్వారా సర్వీసింగ్ చేసే సమయం ఆదా అవుతుందని, నిపుణుడైన టెక్నీషియన్ కేవలం 3 నిమిషాల్లో బ్యాటరీని ఊడదీసి, బిగించేలా తీర్చిదిద్దినట్లు తెలిపింది.

**అదనపు ఫీచర్లు..**

ఇక కోణార్క్ 31 లీటర్ల స్టోరేజ్ సామర్థ్యంతో రానుంది. 18ఔ యూఎస్‌బీ టైప్–సిపోర్ట్, అండర్ సీట్ ల్యాంప్, ూ100 వేరియంట్‌కు 4.2 అంగుళాల డిస్‌ప్లే మిగిలిన వాటికి 7 అంగుళాల డిస్‌ప్లే ఇచ్చారు. పార్క్ అసిస్ట్ రివర్స్, ఆటోహోల్డ్ తదితర ఫీచర్లు కూడా ఉన్నాయి. కోణార్క్ జెడ్ వేరియంట్ అడ్వాన్స్డ్ ఎలక్ట్రానిక్ బ్రేకింగ్ సిస్టమ్ (ూజుదీూ)తో రానుంది. అలాగే దీనికి మేజిక్ కీ ఇవ్వనున్నారు. స్కూటర్ లాక్, అన్‌లాక్‌ను యాప్ ద్వారా నియంత్రించవచ్చు. గూగుల్ మ్యాప్స్, వాట్సాప్‌లను కూడా జెడ్ వేరియంట్‌లో ఉపయోగించుకోవచ్చు. థెఫ్ట్ అలర్ట్, రైడ్ స్టాటిస్టిక్స్, ఫైండ్ మై స్కూటర్, ఛార్జింగ్ పర్యవేక్షణ, ఓటీఏ అప్‌డేట్స్ వంటి వాటికి జెడ్ వేరియంట్ సపోర్ట్ చేస్తుంది.

# నాగ్ బర్త్‌డే.. ఈసారి స్పెషల్ ఏంటంటే!



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున నేడు 67వ పుట్టినరోజు జరుపుకొంటున్న విషయం తెలిసిందే. ప్రతి ఏడాది స్నేహితులు, అభిమానుల మధ్య బర్త్‌డే వేడుకలు చేసుకునే ఆయన.. ఈసారి భార్య అమల, కుమారులు నాగచైతన్య, అఖిల్, ఇద్దరు కోడళ్లతో కలిసి హాలీడేకు వెళ్లారు. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ వెల్లడించారు. "నా పుట్టినరోజు నాడు స్నేహితులు, అభిమానులు ఇంటికి వస్తుంటారు. వారిని కలవడం ఎంతో ఆనందంగా ఉంటుంది. కానీ, ఈ ఏడాది నేను హైదరాబాద్‌లో లేను. మేమంతా ఎవరి పనుల్లో వాళ్లు బిజీగా ఉంటున్నాం. అందుకే అందరం కలిసి గడపాలని ఇండియాలోనే ఓ ట్రిప్ ప్లాన్ చేశాం. నేను, నా భార్య, ఇద్దరు కుమారులు, కోడళ్లు.. ఇలా మొత్తం ఆరుగురం కలిసి ఈ హాలిడేకు వెళు_న్నాం" అని వెల్లడించారు అలాగే, తన పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్నదానాలు, రక్తదాన శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానులను చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. ఆ విషయంలో తాను అదృష్టవంతుడినని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం నాగార్జున అటు వెండితెరపై, ఇటు బుల్లితెరపై వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా నాగార్జున ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'కింగ్ 100' (వర్కింగ్ టైటిల్) చిత్రం అప్‌డేట్ వచ్చేసింది. ఆర్.ఎ.కార్తీక్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో 28 ఏళ్ల తర్వాత నాగార్జున, టబు కలిసి నటిస్తుండటం విశేషం. ఇందులో టబు విలన్‌గా కనిపించనున్నారు. డిసెంబరు 24న ఈ చిత్రం విడుదల కానుండగా.. నాగ్ బర్త్‌డే కానుకగా మేకర్స్ ఓ గ్లింప్స్‌ను విడుదల చేశారు. అటు బుల్లితెరపై విజయవంతంగా కొనసాగుతున్న 'బిగ్‌బాస్ తెలుగు సీజన్-10' కు కూడా ఆయనే హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. 3వ సీజన్ నుంచి వ్యాఖ్యాతగా బాధ్యతలు చేపట్టి.. ఇప్పుడు ప్రతిష్ఠాత్మక 10వ సీజన్‌ను కూడా నడిపించనున్నారు. ఈ సరికొత్త సీజన్ సెప్టెంబర్ 6 నుంచి ప్రారంభం కానుంది.



## మనం చేయగలిగింది దేవుడిని ప్రార్థించడమే: నేపాల్ వరదలపై అమితాబ్ ఆవేదన


నేపాల్‌లో సంభవించిన భారీ వరదలపై బాలీవుడ్ అగ్రకథానాయకుడు అమితాబ్ బచ్చన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణ, ఆస్తి నష్టాల దృశ్యాలు తనను కలచివేస్తున్నాయని పోస్ట్ పెట్టారు. "నేపాల్‌లో సంభవించిన వరదల విధ్వంసాన్ని చూడటం చాలా బాధగా ఉంది. ప్రకృతి కన్నెర్ర చేస్తే మనం తట్టుకోలేం. ఇలాంటి ప్రమాదాల్లో ఉపశమనానికి ఆ దైవానుగ్రహం ఎంతో అవసరం. మనం చేయగలిగింది ఆ దేవుడిని ప్రార్థించడమే. ఎందుకంటే ఆయన శక్తి అన్నింటికంటే అతీతమైనది" అని తన బ్లాగ్‌లో అమితాబ్ పేర్కొన్నారు.సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సహకరించి.. వరదల్లో కొట్టుకుపోయి ఇటీవల నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా వందల మంది ప్రాణాలు కోల్పోగా, వేల మంది గల్లంతైన సంగతి తెలిసిందే. ఈ విధ్వంసంపై సినీ తారలు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. సంజయ్ దత్, సోనూసూద్, మనీషా కోయిరాలా, శింబు విచారం వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు.



## కొత్త జోష్... కొత్త సినిమా

'ఇరుముడి' విజయోత్సాహంలో ఉన్న రవితేజ సంక్రాంతికి మరో సినిమాతోనూ సందడి చేయనున్నారు. ఆ తర్వాత ఆయన చేయనున్న కొత్త సినిమాకీ మరోవైపు రంగం సిద్ధమైంది. కొన్ని రోజులుగా ప్రచారంలో ఉన్నట్టుగానే ఈసారి వివేక్ ఆత్రేయతో జట్టు కడుతున్నారు రవితేజ. ఈ కలయికలో సినిమాని బ్రిడ్జ్ ప్రొడక్షన్స్ పతాకంపై లక్ష్మణ్, శ్రీని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. విజయవంతమైన 'సరిపోదా శనివారం' తర్వాత వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న చిత్రమిదే. ఆయన ఈసారి రవితేజ చిత్రానికి దర్శకత్వం వహించనుండటంతో ఇదొక ప్రత్యేకమైన కలయికగా అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఈ సినిమాని శుక్రవారం అధికారికంగా ప్రకటించింది చిత్రబృందం. రవితేజ ప్రస్తుతం హసిత్ గోలి దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. అది సంక్రాంతికి విడుదల కానుంది. ఆ సినిమా చిత్రీకరణ పూర్తయిన వెంటనే కొత్త చిత్రాన్ని పట్టాలెక్కిస్తారు.

## ఓటీటీలోకి లోకేశ్ కనగరాజ్ 'డీసీ'.. అధికారిక ప్రకటన విడుదల




లోకేశ్ కనగరాజ్, వామికా గబ్బి ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'డీసీ' (ఐజ). దర్శకుడిగా మెప్పించిన లోకేశ్ కనగరాజ్ హీరోగా కనిపించిన ఈ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి.. రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఇప్పుడీ సినిమా ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. సన్ నెక్స్ట్ వేదికగా సెప్టెంబర్ 4 నుంచి అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని అధికారికంగా తెలుపుతూ సంస్థ పోస్ట్‌ను పంచుకుంది. కథేంటంటే..: ఆయుధాలతో వెళ్తున్న ప్రభుత్వ వాహనాన్ని అడ్డగించి వాటిని దోచుకుంటుంది దేవదాస్ (లోకేశ్ కనగరాజ్) అండ్ గ్యాంగ్. ఆ తుపాకులతోనే ఓ ఎస్సైని కాల్చి చంపుతుంది. ఈ గ్యాంగ్‌ను పట్టుకునేందుకు పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేస్తారు. దీంతో దేవదాస్ గ్యాంగ్ తప్పించుకుని తిరుగుతూ ఓ లాడ్జిలో తలదాచుకుంటుంది. అక్కడి బార్‌లో పాటలు పాడే అమ్మాయి పార్వతి (సంజనా కృష్ణమూర్తి)తో దేవదాస్‌కు ఏర్పడిన పరిచయం ప్రణయంగా మారుతుంది. సరిగ్గా అప్పుడే పోలీసులు బార్‌పై దాడి చేసి కాల్పులు జరుపుతారు. ఈ కాల్పుల్లో పార్వతికి బులెట్ తగిలి చనిపోతుంది. ఆ తర్వాత పోలీసుల నుంచి తప్పించుకున్న దేవదాస్ తన ఆచూకీ చెప్పిన వారిని హత్య చేసేందుకు ఓ లాడ్జికి వెళ్తాడు. అక్కడి వేశ్యవాటికలో చిక్కుకుపోయిన చంద్రిక (వామికా గబ్బి)ని కలుస్తాడు. అసలు దేవదాస్ గ్యాంగ్‌స్టర్‌గా మారడానికి కారణం ఏంటి? అనేది కథ.

## యశ్‌ది చాలా సున్నితమైన మనస్తత్వం: తారా సుతారియా



పాన్ ఇండియా స్టార్ యశ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'టాక్సిక్' . గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఇటీవల విడుదలై మిశ్రమ స్పందన అందుకుంటోంది. ఇందులో రెబెక్కా అనే కీలక పాత్రలో బాలీవుడ్ భామ తారా సుతారియా నటించిన విషయం తెలిసిందే. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఆమె.. యశ్ వ్యక్తిత్వం గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సినిమాలోని పాత్రలతో పోలిస్తే, నిజ జీవితంలో యశ్ పూర్తిగా భిన్నమని పేర్కొన్నారు. యశ్‌ను 'మేల్ ఫెమినిస్ట్' అనొచ్చా?అన్న ప్రశ్నకు ఆమె బదులిచ్చారు 'కచ్చితంగా అనొచ్చు. ఆయన చాలా సున్నితమైన వ్యక్తి. ఎదుటివారి గురించే ఎక్కువగా ఆలోచిస్తుంటారు. సినీ పరిశ్రమలో ఇలాంటి వ్యక్తులు ఉండడం చాలా అరుదు. అందరిపైనా యశ్ ఎంతో గౌరవాన్ని ప్రదర్శిస్తారు' అని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో హీరోయిన్ల మధ్య పోలికలపైనా తారా స్పందించారు. 'సోషల్ మీడియాలో ఎప్పుడూ హీరోయిన్లను ఒకరితో మరొకరితో పోలుస్తుంటారు. పురుషులను అలా ఎప్పుడూ పోల్చరు కదా. ఇండస్ట్రీలో ఒక్కో నటికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఎవరికి తగ్గ పాత్రల్లో వాళ్లు నటిస్తుంటారు. అలాంటప్పుడు ఈ పోలికలు ఎందుకు?" అని తారా ఒకింత అసహనాన్ని వ్యక్తం చేశారు. కాగా, 'కేజీఎఫ్-2' తర్వాత నాలుగేళ్ల విరామం తీసుకుని యశ్ నటించిన చిత్రమిది. ఇందులో నయనతార, కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషీ, రుక్మిణీ వసంత్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈనెల 26న ఈ చిత్రం థియేటర్లలో విడుదలైంది.


## 'మా' సీక్వెల్‌లో కత్రినా?

రెండు దశాబ్దాలుగా కథానాయికగా కొనసాగుతున్నా క్రేజ్ తగ్గని తార కత్రినాకైఫ్. హీరోకు దీటుగా యాక్షన్ సన్నివేశాలు చేస్తూ.. తనదైన నటనతో ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకునే ఈ భామ.. రెండేళ్లుగా సినిమాల నుంచి విరామం తీసుకొని మాతృత్వ దశను ఆస్వాదిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడామె మళ్లీ కెమెరా ముందుకు రావడానికి సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సీనియర్ కథానాయిక కాజోల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'మా'. గతేడాది విడుదలైన ఈ ఫాంటసీ హారర్ థ్రిల్లర్‌కు సీక్వెల్ రాబోతున్నట్లు తెలుస్తోంది. ఇందులో కాజోల్‌తో పాటు కత్రినా కూడా ఓ నాయికగా నటించనున్నట్లు సమాచారం. ఇప్పటికే చర్చలు కూడా పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



# బృహద్ధమని చీలితే చిక్కే!





**పదహారేళ్ల పిల్లాడు.** ప్రమాదవశాత్తు ఇంటి ఐదో అంతస్తు నుండి కింద పడిపోయాడు. తీవ్ర రక్తస్రావమైన స్థితిలో అతడిని ఆసుపత్రికి తీసుకొచ్చారు. శరీరంలో పలు చోట్ల గాయాలైనట్టు పరీక్షల్లో తేలింది. మెదడు, ప్లీహము, కాలేయములేకాకుండా శరీరంలో తలతు ప్రమాదకరమైనది గుండె నుండి శరీరంలోకినా రక్తాన్ని చేరవేసే బృహద్ధమని (అయోర్టా) చీలడం. దీనిని సరిచేస్తే గాని ఇతర చికిత్సలు సాధ్యం కావు. ఒకప్పుడు దీనికి మరమ్మతు చేయటమే కష్టంగా ఉండేది. అధునాతన చికిత్సల రాకతో పరిస్థితి మారింది. ముఖ్యంగా థోరాసిక్ ఎండోవాస్క్యులర్ అయోర్టిక్ రిపేర్ (టీఈవీఆర్) పుణ్యమాని ఎంతోమంది బతికి బయటపడుతున్నారు, ఛాతీ తెరవాల్సిన పనిలేకుండా..

## బృహద్ధమని ప్రత్యేకతలే వేరు

పేరుకు తగ్గట్టుగానే శరీరంలో అతిపెద్ద ధమని ఇదే. గుండె మంద వద్దచ్ అల్లుకునే ఉన్నప్పటికీ కూడా రక్తాన్ని ధారావాహికంగా మింగేలా, గుచ్ ప్రవాహాన్ని ఎలా భరిచ ప్రవహించేటప్పుడు అత్యంత తీవ్రంగా సుగేలా, గుండె కొట్టుకుంటున్నప్పుడు రక్తపోటు స్థిరంగా ఉండేలా చూడటంలో పెద్దమనసు పాత్ర పోషిస్తుంది. ఇంతటి కీలకమైంది కాబట్టి దీనికి చిన్న చీలిక వచ్చినా పెద్ద ప్రమాదమే ముంచుకొస్తుంది.

**అధునాతన చికిత్సతో ప్రాణాపాయాన్ని జయించగలం**

## వంపు మొదట్లోనే..

బృహద్ధమని పైభాగం చేత కర్ర, మాదిరిగా వంపు తిరిగి, కిందికి సాగుతుంది. గుండె కొట్టుకున్న ప్రతీసారి ధాటికి కుహరంలో స్వచ్ఛంగా కదులుతుంటుంది. కానీ కిందికి సాగే భాగం స్థిరంగా ఉంటుంది. పైభాగం, కిందిభాగం కలిసే చోటును అయోర్టిక్ ఇస్త్మస్ అంటారు. చీలిపోయే ముప్పు ఇక్కడే ఎక్కువ.


## చీలికను బట్టీ తీవ్రత

బృహద్ధమని గోడ మూడు పొరలుగా ఉంటుంది.


గ్రేడ్ 1 : లోపలి పొరల బక్కల్ చీల్చడం.




గ్రేడ్ 2 : గోడ లోపల రక్తం గడ్డకట్టడం.



గ్రేడ్ 3 : రక్తస్రావాన్ని అరికట్టడానికి చుట్టుపక్కల భాగాలు అడ్డుపడి బుడగలా ఏర్పడటం.



గ్రేడ్ 4 : పొరలన్నీ చీలిపోయి, రక్తస్రావం కావడం.



చీలిక ఎంత తీవ్రంగా ఉంటే అంత ఎక్కువగా ప్రాణాపాయం పొంచి ఉంటుంది. వీరికి తక్షణ చికిత్స అవసరం.

### లక్షణాలేంటి?

తీవ్ర వద్దకు గురైన స్థితిలో చాలామందిని ఆసుపత్రికి తీసుకొస్తారు. వీరిలో రక్తపోటు పడిపోవడం, ఛాతీనొప్పి, ఆయాసం వంటివి ఉంటాయి. అయితే తల, కడుపు, ఊపిరితిత్తుల వంటి భాగాలకు అయిన గాయాల లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి.

### నిర్ధారణ ఇలా..

శరీరము; బ్లడ్గ్రూప్ పంపుపైన, ఆయా గాయాలకు అనుగుణంగా స్పందించటం పరీక్షలు చేయటం ప్రధానం. శ్వాస, రక్త ప్రసరణ కుదుటపడ్డాక సీటీ యాంజియోగ్రామ్ చేయాల్సి ఉంటుంది. ఇది సమస్యను చాలా త్వరగా, కచ్చితంగా గుర్తించటానికి తోడ్పడుతుంది.

### టీఈవీఆర్ మేలు

తొడ వద్ద చిన్న కోత పెట్టి, అక్కడ ధమని ద్వారా లోపలికి స్టెంట్ గ్రాఫ్ట్‌తో పాటు ప్లాస్టిక్ గొట్టాన్ని పంపిస్తారు. బృహద్ధమని చీలిక వద్దకు చేరుకొని ముందు లోపల ఛత్రాన్ని విస్తరిస్తారు. ఫ్యాబ్రిక్ పొర ధమని లోపలి నుంచి చీలికను మూసేస్తుంది. రక్త ప్రసరణ మొదలవుతుంది. రక్తస్రావం పెద్దగా ఉండదు కాబట్టి త్వరగా కోలుకుంటారు.

### చిన్నపిల్లల్లో సవాలే

ప్రస్తుతం ఉన్న స్టెంట్ గ్రాఫ్ట్‌లు పెద్దవారి కోసం రూపొందించబడినవే. చిన్నపిల్లల్లో తొడ ధమని సైజు చిన్నగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఛాతీ తెరిచి శస్త్రచికిత్స చేయటం పిల్లలకి (14, 15 ఏళ్ల లస్ ప ఏళ్ల దాటే) వీటిని ఉపయోగించవచ్చు.

నివారణే ప్రధానం

వాహనాల్లో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. సీటు బెల్టులు, హెల్మెట్లు ధరించాలి.

ఇంటి బాల్కనీకి గ్రిల్లింగ్ ఏర్పాటు చేయాలి. కడికి పం రక్షణ గోడలు విధిగాఉండాలి. పిల్లల మీద ఎప్పుడూ ఓ కన్నేసి ఉంచాలి.


ప్రమాదాలు, గాయాలతు గురైనప్పుడు ఎలా స్పందించాలో తెలుసుకోవాలి.

ఆంబులెన్స్లో త్వరగా తరలించడం, అన్ని సదుపాయాలు గల ఆసుపత్రిలో చేర్చడమూ ముఖ్యమే.

చికిత్స అనంతరం

స్టెంట్ అమర్చటంతోనే పూర్తిగా కోలుకున్నట్లు కాదు. అది సరైన స్థానంలో ఉందో లేదో, దెబ్బతిన్న బృహద్ధమని సరిగా నయమవుతుందో లేదో తెలుసుకోవడానికి సీటీ లేదా ఎంఆర్ఐ పరీక్ష చేయాల్సి ఉంటుంది. పిల్లలో బృహద్ధమని నిరంతరం పెరుగుతూ వస్తుంది కాబట్టి పర్యవేక్షణ అవసరం. సీటీ/ఎంఆర్ఐ పరీక్షల్లో అంతా బాగున్నట్లు తేలితే అందరిలా హాయిగా బడికి వెళ్లొచ్చు, ఆడుకోవచ్చు. వీరిలో భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేలా, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా చూడటం ముఖ్యం.

# రొమ్ముక్యాన్సర్‌పై 'నానో' దాడి



క్యాన్సర్ చికిత్సలో లక్షిత పద్ధతులు.. ముఖ్యంగా కణితి కణాలకు నేరుగా మందులను చేసే నానోపార్టికల్స్ ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి. ఆరోగ్యకర కణజాలానికి హాని కలిగించకుండా కేవలం క్యాన్సర్ కణాల పని పట్టటం వీటి ప్రత్యేకత. అయితే ఇవి కణజాలంలో బాగా లోతుకు చొచ్చుకెళ్లిన క్యాన్సర్ కణాలకు అంతగా చేరుకోవటం లేదు. ఈ నేపథ్యంలో మొహాలీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నానో సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఎన్ఎస్‌టీ) పరిశోధకులు వినూత్న నానోబాట్లతో రూపొందించిన పరిజ్ఞానం కొత్త ఆశలు రేపుతోంది. ముంబైలోని బాబా అటమిక్ రిసెర్చ్ సెంటర్ (బార్క్) సహకారంతో తీర్చిదిద్దిన దీని ప్రయోగపరీక్షలు, ఫలితాల వివరాలు ఇటీవలే ఏసీఎస్ అప్లయిడ్ మెటీరియల్స్ అండ్ ఇంటర్ఫేసెస్ పత్రికలో ప్రచురితమయ్యాయి.

ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ రొమ్ముక్యాన్సర్‌తో ఎంతోమంది మహిళలు మరణిస్తున్నారు. నిజానికి కీమోథెరపీ లక్షలాది మంది ప్రాణాలను కాపాడుతున్నప్పటికీ రొమ్ముకణజాలంలో లోతుకు చొచ్చుకెళ్లిన క్యాన్సర్ కణాలకు అంతగా చేరుకోవటం లేదు. దుష్ప్రభావాలూ పొంచి ఉంటున్నాయి. కొందరిలో కీమో మందు సరిగా పనిచేయకపోవటమూ ఇబ్బంది కలిగిస్తోంది. ఇక్కడే నానోపార్టికల్స్‌తో కూడిన చికిత్సలు ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. అయితే ప్రస్తుత నానో ఔషధాలు చాలావరకూ కణితుల చుట్టూరా లీకయ్యే రక్తనాళాలు, లింఫ్ ద్రవం మీద ఆధారపడి పనిచేస్తున్నాయి. అందువల్ల ఇవి లోపలి కణాలకు చేరుకోవటం కష్టమవుతోంది. ఏన్ఎస్‌టీ పరిశోధకులు రూపొందించిన కొత్త నానోబాట్లు అలా కాదు. వీటిని కాంతితో ప్రేరేపించి, బాగా లోతుకు చొచ్చుకెళ్లిన కణాల మీదా అత్యంత కచ్చితంగా దాడి చేసేలా పురికొల్పొచ్చు. సంప్రదాయ కీమోథెరపీకిది సమర్థమైన ప్రత్యామ్నాయం కాగలదని, చికిత్స కచ్చితత్వాన్ని మెరుగుపరచగలదని భావిస్తున్నారు.

### ఎలా పనిచేస్తాయి?

రొమ్ముక్యాన్సర్ గల ఎలుకలు, కణ నమూనాలు రెండింటి మీదా నానోబాట్లు సమర్థంగా పనిచేస్తున్నట్టు ప్రయోగ పరీక్షల్లో తేలింది. అతినీలలోహిత లేదా దృశ్యకాంతి మాదిరిగా కాకుండా ఎన్ఐఆర్ కాంతి శరీర కణజాలాల లోతుల్లోకీ చొచ్చుకెళ్తుంది. అందుకే ఇన్‌ఫ్రారెడ్ ఫొటాన్లను శోషించుకునే నానోపార్టికల్స్‌తో ఈ నానోబాట్లను రూపొందించారు. ఇవి నియర్-ఇన్‌ఫ్రారెడ్ (ఎన్ఐఆర్) కాంతికి ప్రతిస్పందించటం ద్వారా కదులుతాయి. ఎన్ఐఆర్ లేజర్‌కు ప్రభావితమైనప్పుడు పని చేయటం మొదలెడతాయి. కాంతి నిర్దేశిత మార్గం ద్వారా లేజర్ ప్రసరిస్తున్న వైపు దూసుకుపోతాయి. వేడిని పుట్టిస్తూ క్యాన్సర్ కణాలను చంపుతాయి. నానోబాట్లను బయటి నుంచే కాంతితో నియంత్రించగలగటం.. పీహెచ్, గ్లుటథియోన్ వంటి శారీరక పరిస్థితులకివి స్పందిస్తుండటంతో అత్యంత కచ్చితంగా చికిత్స చేయటానికి వీలు కల్పిస్తాయి. ఈ పరిజ్ఞానాన్ని ఆసుపత్రుల్లో అందుబాటులోకి తేవటానికి ముందు మరికొన్ని అధ్యయనాలు, ప్రయోగ పరీక్షలు చేయాల్సి ఉంది. ఇది విజయవంతమైతే రొమ్ముక్యాన్సర్‌కే కాదు.. చికిత్స కష్టమైన ఇతర జబ్బులకూ సురక్షితమైన పద్ధతిగా రూపుదిద్దుకోగలదు.

# మధుమేహం.. తెలిసీ తెలిసీ ఎందుకీ పొరపాట్లు?


తెలియకపోతే ఏమో అనుకోవచ్చు. తెలిసీ పొరపాట్లు చేస్తే? అశ్రద్ధ, అలసత్వం, నిర్లక్ష్యం అనే అనుకోవాలి. ఇప్పుడు మధుమేహం (డయాబిటిస్) విషయంలో ఇదే జరుగుతోంది. సరిదిద్దుకోకపోతే ముస్ముందు ఇబ్బందులు తప్పవు. అప్పుడు విచారిస్తే ఫలితమేమీ ఉండదు. గోటితో పోయేదాన్ని గొడ్డలి దాకా తెచ్చుకున్నట్టే అవుతుంది.

ప్రస్తుతం మధుమేహం (డయాబిటిస్) గురించి తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. చాలామందికి అంతో, ఇంతో తెలుసు. ఇప్పటివరకూ దీన్ని అదుపులో ఉంచుకోవటం తప్పించి, నయం చేసే మందు లేదనీ తెలుసు. మధుమేహంతో కలిగే చెడు పరిణామాలు, సమస్యలు.. వాటితో తలెత్తే అనర్థాలు సైతం తెలుసు. సమస్యలు వస్తే ఎంత ఖర్చవుతుందో, ఎన్ని ఇబ్బందులకు గురి అవుతారో తెలుసు. ఒక్కోసారి ప్రాణానికీ అపాయం ముంచుకొస్తుందనీ తెలుసు. ఇన్ని తెలిసినా మధుమేహం విషయంలో ఎన్నో పొరపాట్లు చేస్తున్నారు. వైద్యంలో, మందులు వేసుకోవటంలో ఎన్నెన్నో తప్పులు చేస్తున్నారు. ఎందుకిలా జరుగుతోంది? మనమంతా ఆలోచించాల్సిన సంగతి ఇది. పొరపాట్లు, అజాగ్రత్తలు జరగకుండా చూసుకుంటేనే ఆరోగ్యంగా ఉండగలం. అప్పుడే మనకీ, మన కుటుంబానికీ, మన సమాజానికీ ఉపయోగపడగలం.

అతిపెద్ద పొరపాటు

మధుమేహం గల చాలామందిలో ఒక పెద్ద పొరపాటు కనిపిస్తుంటుంది. వారికి షుగర్ వ్యాధి ఉందని తెలుసు. మాత్రలు వాడుతుంటారు లేదా మానేసి ఉంటారు. లేకపోతే మోతాదు తక్కువగా తీసుకుంటుంటారు. జ్వరానికో, దగ్గుకో, కాలు వాచిందనో డాక్టర్ దగ్గరికి వచ్చినప్పుడు జబ్బు ఉందని చెప్పరు. డాక్టర్ అడిగితే లేదంటారు. ఎప్పుడో చేసిన రక్త పరీక్ష రిపోర్టు చూపిస్తారు. అది నార్మల్‌గా ఉంటుంది. మళ్లీ పరీక్ష చేయించమంటే మొండికేస్తారు. మందులు రాయించుకొని వెళతారు. జబ్బు తగ్గదు. మళ్లీ అనుమానం వచ్చి అడిగితే మొన్న మీరు రిపోర్టు చూశారు కదా అంటారు. తరచి తరచి అడిగితే 'ఎప్పుడో ఉండేది, మాత్రలు వాడితే తగ్గిపోయింది' అని చెబుతారు. పైగా 'మీరు కూడా మొన్న

# గుండె కవాటానికి చిగుళ్ల జబ్బు ఎసరు!





**తీవ్ర చిగుళ్ల జబ్బుకు కారణమయ్యే పార్ఫైరోమోనాస్ జింజివాలిస్ అనే బ్యాక్టీరియా గుండె కవాటాన్ని దెబ్బతీస్తున్నట్లు తాజాగా బయటపడింది. ఇది గుండె ఎడమ జఠరిక, బృహద్ధమని మధ్య కవాటం (అయోర్టిక్ వాల్వ్) బిగుసుకోవడానికి, కుదించుకుపోవడానికి దారితీస్తున్నట్లు తేలింది. చిగుళ్ల సమస్యలకూ గుండె జబ్బులకూ మధ్య సంబంధాన్ని తెలుసుకోవడానికి తోడ్పడగలదని భావిస్తున్నారు.**

తీవ్ర చిగుళ్ల జబ్బు ఒంట్లో వాపు ప్రక్రియను ప్రేరేపిస్తున్నట్లు, గుండె రక్తనాళాల్లో ఫలకాలు వంటి పగుళ్లు పెంచుతున్నట్లు ఇప్పటికి తెలుసు. చిగుళ్ల జబ్బుకు చికిత్స తీసుకుంటే గుండె రక్తనాళాల పనితీరు మెరుగవుతున్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ చిగుళ్ల జబ్బులో ప్రధానంగా పాలు పంచుకునే పార్ఫైరోమోనాస్ జింజివాలిస్ గుండె కవాటరహితాధ్యం పోగుపడేలా చేస్తున్నట్లు (సీఏవీడీ) తాజాగా తేలింది.

కవాట మార్పిడి సందర్భంగా సేకరించిన అయోర్టిక్ వాల్వ్‌లో ఈ బ్యాక్టీరియా డీఎన్ఏ, దీనికి సంబంధించి ప్రోటీన్లు పెద్దమొత్తంలో ఉంటున్నట్లు కనుగొన్నారు. మామూలు గుండె కవాటంతో పోలిస్తే క్యాల్షియం గట్టిపడిన కవాటంలో పి. జింజివాలిస్ బ్యాక్టీరియా అసహజంగా 30 రెట్లు ఎక్కువగా కనిపించటం గమనార్హం. ఇది నేరుగా కవాటాన్ని దెబ్బతీస్తుందా? లేదా? అనేదే పరిశోధకులు పరిశీలించారు.

ఆరోగ్యంగా ఉన్న కొన్ని ఎలుకల రక్తంలోకి ఈ బ్యాక్టీరియాను ప్రవేశపెట్టి పరిశీలించగా.. ఇది గుండె కవాటానికి చేరి, అక్కడ వాపు ప్రక్రియను ప్రేరేపిస్తున్నట్లు తేలింది. అలాగే క్యాల్షియం పోగుపడేలా, కవాటం కుదించుకుపోయేలా చేస్తున్నట్లు బయటపడింది.




కొలెస్ట్రాల్ ఎక్కువగా లేకపోయినా కవాటంలో క్యాల్షియం పోగుపడటం ఆశ్చర్యకరమని పరిశోధకులు చెబుతున్నారు.

సంప్రదాయ గుండెజబ్బు ముప్పు కారకాలతో నిమిత్తం లేకుండా పి. జింజివాలిస్ బ్యాక్టీరియా నేరుగా కవాట సమస్యకు దారితీస్తున్నట్లు ఫలితాలు సూచిస్తున్నాయని వివరిస్తున్నారు.


చిగుళ్ల జబ్బుకూ గుండె జబ్బులకూ నేరుగా శారీరక యంత్రంగా సంబంధం ఉంటోందనే విషయాన్ని ఇది మరింత బలోపేతం చేసింది.

### సీఏవీడీ లక్షణాలు

- నిస్సత్తువ
- ఆయాసం
- ఛాతీనొప్పి

### సమస్య మరీ విషమిస్తే

కవాట మార్పిడి చేయాల్సి వస్తుంది.



### ఈ అధ్యయనం ఏమి చెబుతోంది?


పి. జింజివాలిస్ బ్యాక్టీరియా గుండె కవాటానికి చేరి వాపు ప్రక్రియను ప్రేరేపిస్తుంది.

కవాటంలో క్యాల్షియం పోగుపడేలా చేసి, కవాటం బిగుసుకోవడానికి, కుదించుకుపోవడానికి దారితీస్తుంది.

ఈ ప్రక్రియకు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం అవసరం లేదు.

సంప్రదాయ గుండెజబ్బు ముప్పు కారకాలు లేకపోయినా కూడా ఇది కవాట సమస్యను కలిగించగలదు.

### బ్యాక్టీరియా ఎలా పనిచేస్తుంది?




### తాజా పరిశోధన ఆశలు రేపుతోంది

వాపు ప్రక్రియను ప్రేరేపించే ఇంటర్‌ల్యూకిన్-1 బీటాను నిలువరిస్తే బ్యాక్టీరియా కవాటానికి చేరుకున్నా కూడా క్యాల్షియం అంత ఎక్కువగా పోగుపడటం లేదని పరిశోధకులు గుర్తించారు.



# ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్... సినిమాల్లో శిక్షణ!



ఒకప్పుడు ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్! ఆపై ఐపీఎల్‌కి సెక్యూరిటీ ఆఫీసర్‌గా చేశారు. ప్రస్తుతం నటీనటులకు శిక్షణనిస్తున్నారు వర్లిన్ పన్వర్. ఈమెవరు? సినిమాల్లో ఆమె పాత్ర ఏమిటంటే..!

జనవరి, 2018... ఇంకొన్ని నిమిషాల్లో రిపబ్లిక్ డే ఫ్లైపాస్ట్ రిహార్సల్ మొదలవుతుంది. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లో రాడార్ స్క్రీన్ ముందు కూర్చొని ఉన్నారు వర్లిన్. ఇంతలో గుర్తుతెలియని ఎయిర్‌క్రాఫ్ట్ ఒకటి సరిహద్దులవైపు రావడం గమనించారామె. ఆలోచించే, పైవాళ్లకి సూచించే సమయం లేదు. వెంటనే అడ్డుకోమంటూ ఆజ్ఞలు జారీ చేశారు. ఆ ఎయిర్‌క్రాఫ్ట్ తిరిగి వెనక్కి వెళ్లేలా చేశారు. లేదంటే అది నాడు ఏ ప్రమాదానికి దారి తీసేదో!

వర్లిన్ పన్వర్... పుట్టింది ఉత్తరాఖండ్‌లోని టెహ్రీలో. నాన్న ఆర్మీ ఆఫీసర్. 12ఏళ్ల వయసులో ఓసారి దేహ్రాదూన్‌లో జరిగిన పాసింగ్ అవుట్ పరేడ్‌కి వెళ్లారామె. అది చూశాక తనకీ దేశ సేవ చేయాలన్న కోరిక కలిగింది. దీంతో స్కూలింగ్ పూర్తయ్యాక ఎన్‌సీసీలో చేరారామె. జాతీయస్థాయిలో 'ఉత్తమ కెడెట్'గానూ నిలిచారు. ఆపై ప్రవేశపరీక్ష రాసి ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ రెండింట్లోనూ అవకాశం అందుకున్నారు. చివరకి వాయుసేనను ఎంచుకుని, శిక్షణ ముగిశాక 'ఫైటర్ కంట్రోలర్'గా చేరారు. శత్రు విమానాల్ని గుర్తించడం, యుద్ధ పైలట్లకు దిశానిర్దేశం చేయడం, గగనతలంలో ఎదురయ్యే అపాయాలను కనిపెట్టడం ఆమె విధుల్లో భాగం. ఎంతో ఒత్తిడితో కూడుకున్న ఈ బాధ్యతల్లో పదేళ్లు కొనసాగారు వర్లిన్. తరవాత 2018లో పదవీ విరమణ పొందారు.

విరమణ అంటే విశ్రాంతి తీసుకోవడం కాదంటారు వర్లిన్. అందుకే మొదట ఐపీఎల్‌కి టెక్నికల్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా స్టేడియం పహారా, వ్యక్తుల కదలికల్ని గమనించడం వంటివి చేశారు. ఆ సమయంలోనే ఆమెకు అనుకోకుండా సినిమా అవకాశమొచ్చింది. సైనికుల పాత్రధారులకు శిక్షణివ్వడం ఆమె పని. సైనిక వందనం, ప్రోటోకాల్, నడక, పోశ్చర్ వంటివాటిని నేర్పిస్తారీమె. అలా హృతిక్ రోషన్, దీపిక పదుకోణ్, అక్షయ్ కుమార్, అనిల్ కపూర్, ధనుష్, వరుణ్ తేజ్ వంటివారికి శిక్షణనిచ్చారీమె. సినిమాల్లో 'ఫీమేల్ మిలిటరీ ఎటికేట్ కోచ్'గానూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఈవిడ పని షూటింగ్‌కు కొన్ని వారాల ముందే మొదలవుతుంది. నటీనటులు పట్టు సాధించాకే పూర్తవుతుంది. తాజాగా ఆపరేషన్ సఫేద్ సాగర్‌కి పనిచేశారీమె. వర్లిన్ మోటివేషనల్ స్పీకర్ కూడా. కార్పొరేట్ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, స్పీకర్ బ్యూరోల్లో లీడర్‌షిప్, రిస్క్ టేకింగ్, క్రమశిక్షణ, తిరిగి కెరియర్ ప్రారంభించడం, ఒత్తిడి వాతావరణంలో పనిచేయడం వంటి ఎన్నో అంశాలపై ప్రసంగాలిస్తుంటారీమె. 'నేను చేయాల్సింది చాలా ఉందని నమ్ముతా. అదే నడిపిస్తోంది' అంటోన్న ఈ మాజీ స్క్వాడ్రన్ లీడర్ ప్రయాణం స్ఫూర్తిదాయకమే కదూ!

# ఆ ఆలోచనతోనే ఈ స్టార్టప్..!



ఈరోజుల్లో ఎన్నో స్టార్టప్‌లకు వ్యక్తిగత సమస్యలు, అనుభవాలే కారణమవుతున్నాయి. తనకు కూడా ఇలాంటి అనుభవమే ఎదురైంది అంటోంది భారత సంతతికి చెందిన ప్రణీతా పాటిల్. ఇరవై ఏళ్ల వయసులో పీఎంఓఎస్, ప్రీ-డయాబీటీస్.. సమస్యలతో బాధపడింది ప్రణీత. ఈక్రమంలో వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి ముందుగానే గుర్తించి హెచ్చరిక సంకేతాలను అందించే వ్యవస్థ అందుబాటులో ఉన్నట్లయితే వివిధ సీరియస్ ఆరోగ్య సమస్యలను నివారించే అవకాశం ఉంటుంది కదా అని భావించింది. ఈ ఆలోచనతోనే 'ఫంక్షన్ హెల్త్' అనే స్టార్టప్‌ను నెలకొల్పింది. అనతికాలంలోనే ఆ సంస్థ ఆదరణ పొందడమే కాకుండా కోట్ల విలువైన సంస్థగా ఎదిగింది. ఈ సేవలను కేవలం అమెరికాలోనే కాకుండా ప్రపంచమంతా విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది ప్రణీత. ఈ నేపథ్యంలో ఆమె ప్రయాణం గురించి తెలుసుకుందాం రండి..

**ముందుగానే గుర్తించగలిగితే..**

'నేను పుట్టి పెరిగిందంతా అమెరికాలోనే. అమ్మానాన్నలిద్దరూ అమెరికాకు వలస వచ్చిన తొలి తరం భారతీయులు. నా విద్యాభ్యాసమంతా అక్కడే జరిగింది. టెక్సాస్ యూనివర్సిటీకి చెందిన మెక్‌కాంబ్స్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో డిగ్రీ పట్టా అందుకున్నా. ఆ తర్వాత మూడు నెలల పాటు భారత్‌లో ఉన్నా. అప్పుడు ఓ స్వచ్ఛంద సంస్థలో టీచింగ్ ఫెలోగా పనిచేశా. యాక్సెంచర్ సంస్థలో ఎనలిస్ట్‌గా ఉద్యోగం రావడంతో తిరిగి అమెరికా వచ్చా. యూనివర్సిటీలో చదువుతున్నప్పుడే రెండు పరిశోధనల్లో భాగమయ్యా. ఆ అనుభవంతోనే యాక్సెంచర్ 'హెల్త్ స్ట్రాటజీ' విభాగంలో నన్ను భాగం చేసింది. దాంతో ఆరోగ్య సేవలందించే సంస్థలు, బీమా కంపెనీలు, హెల్త్‌కేర్ సిస్టమ్స్‌తో కలిసి పనిచేసే అవకాశం లభించింది. అలా ఆరేళ్లకు పైగా ఆ సంస్థలో పనిచేశా. ఆ తర్వాత మాస్టర్ ఆఫ్ డిజైన్ ఇంజినీరింగ్ చేయడం కోసం హార్వర్డ్ యూనివర్సిటీలో చేరా. అదే సమయంలో ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నప్పుడు పీఎంఓఎస్, ప్రీడయాబీటీస్ ఉన్నాయని తెలిసింది. దానికి తోడు జన్యుపరంగా వచ్చిన కొన్ని ఆరోగ్య సమస్యలూ వేధించాయి. ఈ క్రమంలో ఫలానా సమస్య వచ్చిన తర్వాత గుర్తించడం కంటే, ఆ సమస్య రాకముందే దానికి సంబంధించి ముందుగానే హెచ్చరిక సంకేతాలను అందించే వ్యవస్థ అందుబాటులో ఉన్నట్లయితే ఎన్నో ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు కదా అనిపించింది. అలా 'ఫంక్షన్ హెల్త్' ఆలోచన మొదలైంది. హెల్త్ స్టార్టప్ ఆలోచన అయితే వచ్చింది కానీ.. దానిని నడపాలంటే భారీగా నిధులు సేకరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో నాలాంటి ఆలోచనలే ఉన్న మరో ముగ్గురితో కలిసి 'ఫంక్షన్ హెల్త్' సంస్థను ప్రారంభించా. దీనిపైనే పూర్తిగా దృష్టి పెట్టడానికి హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి ముందుగానే బయటకు వచ్చా.

**రెండు వేల ప్రాంతాల్లో..**

మా ప్రయాణం 2021లో మొదలైంది. సాధారణంగా ఫుల్ బాడీ చెకప్ ఆరోగ్య పరీక్షల్లో పరిమిత సమాచారమే ఉంటుంది. కానీ, ఫంక్షన్ హెల్త్‌లో మాత్రం ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి సమాచారం అందేలా 160కి పైగా ల్యాబ్ టెస్ట్‌లు చేస్తున్నాం. ఇందుకోసం కేవలం 365 డాలర్లకే ఏడాది సభ్యత్వం అందిస్తున్నాం. ఒకవేళ ఇవే టెస్టులు విడిగా చేయించుకుంటే 15 వేల డాలర్లు ఖర్చవుతుంది. ఈ సేవల్ని అమెరికా వ్యాప్తంగా రెండు వేల ప్రాంతాల్లో అందిస్తున్నాం. మా దగ్గర పరీక్షలు చేయించుకున్న వారికి.. కేవలం అందుకు సంబంధించిన ఫలితాలను అందించడమే కాకుండా ఏఐ సాంకేతికతను ఉపయోగించి తర్వాత ఏం చేయాలనే దాని గురించి సలహాలు/సూచనలు కూడా ఇస్తున్నాం. అలాగే ఏ హాస్పిటల్‌కు వెళ్లినా ఉపయోగపడేలా వారి పూర్తి ఆరోగ్య సమాచారాన్ని అందిస్తున్నాం.

**ప్రపంచమంతటా విస్తరించాలని..**

కేవలం అమెరికాలోనే కాకుండా ప్రపంచమంతటా విస్తరించాలనే లక్ష్యంతో దీనిని మొదలుపెట్టాం. అందుకు భారీ పెట్టుబడులు అవసరం. ఈ క్రమంలోనే పెట్టుబడిదారులకు మా లక్ష్యాన్ని స్పష్టంగా వివరించాం. వారు కూడా మా ఆలోచనలతో ఏకీభవించడంతో నిధుల సమీకరణకు మంచి స్పందన వచ్చింది. సంస్థ కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం దీని విలువ సుమారు 24 వేల కోట్లు. ఈ స్టార్టప్‌ను రెండు దశలుగా అభివృద్ధి చేయాలనుకున్నాం. మొదటి దశలో భాగంగా ల్యాబ్ టెస్ట్‌లతో కచ్చితమైన సమాచారం అందించడంతో పాటు సాధ్యమైనంత ఎక్కువమంది ముందస్తు పరీక్షలు చేయించుకుని, తమ ఆరోగ్యం గురించి ఎప్పటికప్పుడు పరిశీలించుకునేలా ప్రోత్సహించాం. ఇందులో చాలావరకు విజయం సాధించాం. ఇప్పుడు రెండో దశపై దృష్టి సారించాం. ఇందులో భాగంగా ఒక వ్యక్తి మొత్తం ఆరోగ్య సమాచారాన్ని సేకరించి.. మరింత లోతుగా విశ్లేషించాలనుకుంటున్నాం. అయితే ఇందుకోసం ఎంతో చేయాల్సి ఉంటుంది. ఇతర రంగాలతో పోలిస్తే సాంకేతికతను ఉపయోగించడంలో వైద్యరంగం వెనకబడి ఉంది. ఏఐ వంటి సాంకేతికత ఈ అంతరాన్ని తగ్గించే అవకాశం ఉంది..' అంటున్నారు ప్రణీత.

# విశ్వవిద్యాలయాలలో విద్యాబోధన తీరు మారాలి



-త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి

**హైదారాబాద్,రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29 :** విశ్వవిద్యాలయాలలో నిష్క్రియాత్మకమైన కోర్సులకు విద్యార్థి అభిరుచి కలిగిన మరేతర కళను జోడించి కోర్సులను రూపొందించాలని వాటికి అధునాతన, సాంకేతిక పద్ధతుల ద్వారా బోధనను కొనసాగించాలని త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి సూచించారు. శనివారం తెలుగు వర్శిటీలో దివంగత మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం మాతృభాషా దినోత్సవాన్ని, 2026 సంవత్సరపు సంస్కృతి పురస్కార ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ లలితకళల ద్వారా విద్యార్థి జీవితాన్ని అనుసంధానిస్తూ లోకజ్ఞానాన్ని అందించే విధంగా సాంకేతిక విద్యాపాఠ్యప్రణాళికలను తెలుగు విశ్వవిద్యాలయంరూపొందించాలని అభిప్రాయపడ్డారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డా. కె.వి.రమణాచారి మాట్లాడుతూ, రాజకీయమంటే ప్రజాసేవనే అని ప్రగాఢంగా నమ్మే నిస్వార్ధపూరిత నిజమైన రాజకీయ నాయకుడు మండలి వెంకట కృష్ణారావు అని గుర్తు చేశారు. అవనిగడ్డ శాసన సభ్యులు డా. మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ..దేశంలో అనేకప్రాంతాల్లో తెలుగువారు అత్యున్నత స్థానంలో ఉన్నారని వారందరూ తనదైన శైలిలో తెలుగు భాషా సంస్కృతులను కాపాడుతున్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనం00శీశీతంరం మండలి వెంకట కృష్ణారావు పేరిట నెలకొల్పిన సంస్కృతి పురస్కారాన్ని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి
పూనె ఆంధ్రసంఘం సలహాదారు తిరువలూరి వంగీపురం శ్రీనివాస్ కు ఇరవై అయిదువేల నగదు పారితోషికంతో పాటు ప్రత్యేక జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి
విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షత వహించారు.

# ఊరందరి ముందు ఆడపిల్ల పేరు చెప్పి.. వేడుక చేసి..!



**ఆడపిల్ల పుడితే నిట్టూర్చడం, పుట్టింది పాపే కదా అన్న చిన్నచూపు ఇప్పటికీ కొన్ని చోట్ల కనిపిస్తుంది. సమాజంలో ఉన్న ఈ ఆలోచనా ధోరణినే మార్చే ప్రయత్నం చేస్తున్నారు డాక్టర్ ఎభా పటేల్. అమ్మాయిలంటే వివక్ష ఉన్న గ్రామంలో పుట్టి పెరిగిన ఆమె.. కొన్నిసార్లు తానూ ఇలాంటి అనుభవాల్నే ఎదుర్కొన్నారు. అయినా వాటిని దాటుకుని ఉన్నత చదువులు చదివారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇలాంటి గుర్తింపే మారుమూల గ్రామాల్లోని ప్రతి ఆడపిల్లకూ దక్కాలంటూ ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆమె.. అక్కడ అమ్మాయిల పుట్టుకను ఓ వేడుకలా సెలబ్రేట్ చేస్తున్నారు. ఇలా ఇప్పటివరకు కొన్ని వందల గ్రామాల్ని ప్రభావితం చేసిన ఆ కార్యక్రమం గురించి ఎభా ఏమంటున్నారో తెలుసుకుందాం రండి..**

**బామ్మ స్ఫూర్తితో..!**

ఉత్తరప్రదేశ్‌లోని ఖాదేపూర్ అనే చిన్న గ్రామంలో పుట్టి పెరిగారు ఎభా. ఇక్కడ ఆడపిల్లలపై వివక్ష ఎక్కువగా ఉండేది. చిన్నప్పుడు తానూ ఇలాంటి అసమానతల్నే ఎదుర్కొన్నానంటున్నారామె.

'కొన్ని విషయాలు ఎవరూ చెప్పకపోయినా చూస్తే అర్థమవుతాయి. ఆడపిల్లల గురించి సమాజం ఆలోచనా ధోరణిని కూడా ఇలాగే అర్థం చేసుకోవచ్చు. చిన్నప్పుడు నా చుట్టూ ఇలాంటి పరిస్థితులే ఉండేవి. ఎక్కడికి వెళ్లాలి?, ఏం చదువుకోవాలి?, భవిష్యత్తులో ఏమవ్వాలి?.. ఇలా ప్రతి విషయంలోనూ పరిమితులుండేవి. ఒకే ఇంట్లో అమ్మాయి, అబ్బాయి మధ్య చూపే అసమానతల్నీ దగ్గర్నుంచి గమనించా. అయితే పాత కాలానికి చెందినా మా బామ్మ దృష్టి మాత్రం మరోలా ఉండేది. ఆడ, మగ తేడా లేకుండా ఇద్దరినీ సమానంగా చూడాలని తన వంతుగా కృషి చేసిందామె. మంచి పని చేయడానికి ఎవరి అనుమతి, గుర్తింపూ అవసరం లేదని చెప్పిన ఆమె.. గ్రామంలో తిరుగుతూ ఆడపిల్లలకు తగిన గుర్తింపు తీసుకొచ్చేందుకు ఆరాటపడింది. ఇలా ఆమె ఆలోచనలు, వేసిన అడుగులే నన్ను ప్రభావితం చేశాయి..' అంటోన్న ఎభా ఈ వివక్షను దాటుకొని ఉన్నత చదువులు చదివారు. ఇంజినీరింగ్ పూర్తిచేసి.. తన గ్రామంలోనే తొలి మహిళా ఇంజినీర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆపై పీహెచ్‌డీ కూడా చేశారు.

**వాళ్లలా పిలవడం నచ్చలేదు!**

చదువు పూర్తయ్యాక పలు సంస్థల్లో ఉద్యోగం చేసిన ఎభా.. తనతో పాటు ఊళ్లో ఉన్న ఆడపిల్లల్నీ ప్రోత్సహించాలనుకున్నారు.

'ఉద్యోగంలో బిజీగా ఉన్నా నా మనసు ఇంటి వైపే లాగేది. ఎందుకంటే ఇక్కడ నాతో పాటే పెరిగిన చాలామంది అమ్మాయిలు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేసుకొని పిల్లల్ని కన్నారు. వాళ్ల పిల్లలు నన్ను 'పెద్దమ్మా' అని పిలవడం నాకు అసౌకర్యంగా అనిపించేది. ఒకే వయసు వాళ్లమే అయినా మా జీవితాలు ఇలా భిన్న మార్గాల్లో ఎందుకు వెళ్తున్నాయి? పెళ్లి పేరుతో వాళ్ల జీవితం ఎందుకు అక్కడే ఆగిపోవాలి? అన్న ప్రశ్నలు నాకు నేనే వేసుకునేదాన్ని. ఇవే ఒకానొక సమయంలో మా ఊరి ఆడపిల్లలకు తగిన గుర్తింపు తీసుకురావాలన్న ఆలోచనను రేకెత్తించాయి. ఇందులో నుంచి పుట్టిందే 'ఘర్ ఆయీ నన్హీ పరి' అనే కార్యక్రమం. అమ్మాయి పుట్టుకను ఓ వేడుకలా జరుపుతూ.. ఆడపిల్ల భారం కాదు బాధ్యత అని తెలియజెప్పడమే దీని ముఖ్యోద్దేశం..' అంటూ తన ఇనీషియేటివ్ గురించి చెప్పుకొచ్చారామె. ఉద్యోగం వదిలేసి 2021లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఎభా.

**వేల మందికి గుర్తింపు తెచ్చి..!**

సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్షను, చిన్నచూపును తొలగించడానికి; అబ్బాయిలతో సమానంగా వారిని పెంచి, సమాన అవకాశాల్ని కల్పించే దిశగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళు_న్నారు ఎభా. ఇందులో భాగంగా తన గ్రామంలో ఆడపిల్ల జన్మిస్తే.. తల్లిదండ్రులు తమ పాపను తీసుకొని గ్రామ పంచాయతీ హాల్‌కు రమ్మని ఆహ్వానిస్తారు. అక్కడ ఊరి ప్రజలందరి ముందు ఆ పాప పేరును ప్రకటిస్తూ చిన్న వేడుకలా జరుపుతారు. ఆడపిల్ల పుట్టడం భారం కాదు.. అదృష్టం అనే భావన ఊరి ప్రజల్లో కలిగించడానికి గ్రామం మొత్తం మిఠాయిలు పంచుతారు. అంతేకాదు.. పాప ఆరోగ్యం, భవిష్యత్తు కోసం.. శిశువుకు, తల్లికి అవసరమైన పోషకాహారాన్ని, వైద్య సహాయాన్ని అందించే ఏర్పాటుచేస్తున్నారు. అలాగే అమ్మాయికి సకాలంలో ప్రభుత్వ వ్యాక్సినేషన్లు అందేలా చూడడంతో పాటు వారి ప్రాథమిక విద్యకూ పునాది వేస్తున్నారు. సుకన్య సమృద్ధి యోజన వంటి ప్రభుత్వ పథకాల్ని చిన్నారి కుటుంబానికి అందేలా చొరవ చూపుతున్నారు. ఈ క్రమంలోనే అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలతో కలిసి పనిచేస్తున్నారు ఎభా.

'మొదట్లో ఇంటింటికీ వెళ్లి ఆడపిల్లల గొప్పతనం గురించి చెబితే చాలామంది నా మాటల్ని కొట్టిపడేశారు. అయినా పట్టుదలతో ప్రయత్నించా.. ఇదే ఇక్కడి ప్రజల్లో మార్పు తీసుకొచ్చింది..' అంటోన్న ఆమె.. తన కార్యక్రమాన్ని క్రమంగా ఇతర గ్రామాలకూ విస్తరించారు. ఇప్పటివరకు ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో సుమారు 700 గ్రామాల్లో 9000 మంది ఆడపిల్లల పుట్టుకను వేడుకలా సెలబ్రేట్ చేశారు ఎభా. ఇలా ఆమె సేవల్ని ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్ ఓ సందర్భంలో ప్రత్యేకంగా ప్రశంసించారు.



తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



# కుమారి అక్షిత భరతనాట్య అరంగేట్రం








**హైదరాబాద్, రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29:** ప్రముఖ నాట్య, సంగీత విద్వాంసురాలు, వర్ణ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ స్మితా మాధవ్ శిష్యురాలు కుమారి అక్షిత భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన 'వర్ణ ఆర్ట్స్ అకాడమీ' ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లాసికల్ ఓకలిస్ట్ హరిణి రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అరుణ బాల సుబ్రమణియన్ కుమార్తె అయిన అక్షిత శర్మ భరతనాట్యంలో విశేష సాధన చేసి భరతనాట్య అరంగేట్రం చేయడం అభినందనీయమన్నారు. గురు డాక్టర్ స్మితా మాధవ్ భారతీయ సంస్కృతి కలలను ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు వర్ణ ఆర్ట్స్ అకాడమీ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు నాట్య శిక్షణ అందిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ప్రదర్శించాలని ఆకాంక్షించారు . అకాడమీ భరతనాట్య విభాగాధిపతి భార్గవి పరమేశ్వరన్ సహాయ సహకారాలు అందించారు.

కుమారి అక్షిత శర్మ ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ లో 9వ తరగతి చదువుతుంది. చిన్న వయసులోనే భరతనాట్యం అనే కలపై మక్కువతో ప్రాథమిక శిక్షను ఉమా రాధ వద్ద ప్రారంభించి నాలుగు సంవత్సరాల క్రితం వర్ణ ఆర్ట్స్ అకాడమీలో చేరి

గురువులు స్మిత మాధవ్, భార్గవి పరమేశ్వరన్ శిక్షణలో అంకితభావంతో,క్రమశిక్షణ శిష్యురాలు రాణించి గురువులతో కలిసి ప్రదర్శనలు ఇచ్చే అవకాశాలు లభించడంతో కుమారి అక్షిత పశుపతి ఆలయం, కాశి, అయోధ్య, తిరుచానూర్, వంటి ప్రతిష్టాత్మక నృత్య ప్రదర్శనలో పాల్గొని అందరి ప్రశంసలను పొందారు . నృత్యంతో పాటు కర్ణాటక సంగీతం, శాస్త్రీయ సంగీతం, చిత్రలేఖనం రంగాలలో కూడా బహుమతులు గెల్చుకుంది. కుమారి అక్షిత మాట్లాడుతూ దైవ కృపతో పెద్దల ప్రోత్సాహంతో గురువుల అమూల్యమైన మార్గదర్శకత్వంతో భరతనాట్య అరంగేట్రం చేయడం నా జీవితంలో మైలురాయిగా నిలిచిపోయిందని, స్నేహితులు బంధువుల మధ్య అరంగేట్రం చేయడం వారందరి ఆశీర్వాదాలు పొందడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

# అలరించిన 'స్వర నీరాజనం'




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29 :** 'స్వర నీరాజనం' ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికలో నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు సివి ప్రసాద్ నిర్వహణలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగర్, యాంకర్ లక్ష్మీతులసి, గాయకుడు రమణ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయనీ గాయకులు గౌరి, లక్ష్మీరత్నం, రామలక్ష్మి శశిరేఖ, జ్యోతిర్మయి , సాయిపావని, వెంకటేశ్వరరావు
శ్రీనివాస మూర్తి, శంకర్ , రమేష్
శ్రీనివాస పరుస, గోపీకృష్ణ ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## అలరించిన ఘంటసాల 'సుమధుర గీతాలు' గాన విభావరి




**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29 :** లలిత ప్రియ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ గాయనీ-గాయకులచే పద్మశ్రీ ఘంటసాల 'సుమధుర గీతాలు' గాన విభావరి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా లలిత కళా వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా
సంస్థ అధ్యక్షుడు నేదునూరి శ్యామకృష్ణ నిర్వహణలో గాయనీ గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

# అలరించిన సినీ సంగీత విభావరి




**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29 :** "మెగా స్టార్" చిరంజీవి, "కింగ్" నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక సినీ సంగీత విభావరి ఉష మ్యూజిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో
చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హనుమంతరావు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా
సంస్థ అధ్యక్షులు మల్లాది విష్ణుకుమార్, కార్యదర్శి మల్లాది ఉష నిర్వహణలో గాయనీ గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో కార్యక్రమం

**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29 :**
**శివాని ఆర్ట్స్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నెలనెలా పద్య నాటకోత్సవాలలో భాగంగా శ్రీ కృష్ణ రాయభారం, సత్య హరిశ్చంద్రీయము శ్మశాన ఘట్టము నాటక ప్రదర్శనలు చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి**
**శివాని', 'ప్రతిభా పురస్కారాలు' చేశారు అందజేశారు. సంస్థ స్థాపక అధ్యక్షులు**







# ఆకట్టుకున్న సమ్మోహన కృష్ణ కూచిపూడి రంగప్రవేశం




**హైదరాబాద్, రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29**
కళా తపస్విని డా. కిరణ్మయి బొనాల శిష్యురాలైన సమ్మోహన కృష్ణ కూచిపూడి రంగప్రవేశం 'సమ్మోహన కృష్ణ షాద్ తరంగిణి' పేరిట శనివారం రాత్రి సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో భారతీయ విద్యా భవన్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుతో పాటు ప్రముఖ సినీ టీవీ నటులు సి.వి.ఎల్. నరసింహ రావు యక్షగాన కంఠీరవగురు డా. పసుమర్తి శేషు బాబు, గ్లోబ్ ఇంటర్నేషనల్ ఈవెంట్స్ డైరెక్టర్ లయన్ డా. సత్యనారాయణ సంఘిశెట్టి పాల్గొన్నారు. నర్తకి సమ్మోహన కృష్ణ పదవర్ణం, గణేష్ పంచతంత్ర, ఉషా ప్రవేశ దరువు, కృష్ణ నీ బేగానే బరో, శ్లోకాభినయనంతో జల్లికట్టు తదితర అంశాలపై ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. నర్తకి సమ్మోహన కృష్ణ జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ప్రదర్శించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ అధ్యక్షురాలు పద్మా కళ్యాణ్ పాల్గొన్నారు.



edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136